గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 166, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, సోమవారం - 22- జూలై - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

## కేరళలో నిపా వైరస్ కలకలం



- తాజాగా, రాష్ట్రంలో నిపా వైరస్ సోకిన 14ఏళ్ల బాలుడు ప్రాణాలు కల్పోయాడు.
- మళప్పురం జిల్లాలోని పండిక్కడ్‌కు చెందిన 14ఏళ్ల బాలుడికి నిపా వైరస్ సోకినట్లు శనివారం వెల్లడించారు
- నిపా వైరస్ సోకినట్లు నిర్ధరించిన కొన్ని గంటల వ్యవధిలోనే మరణించడం ఆందోళన

తాజాగా, రాష్ట్రంలో నిపా వైరస్ సోకిన 14ఏళ్ల బాలుడు ప్రాణాలు కల్పోయాడు. ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు కేరళ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ ఆదివారం వెల్లడించారు. అతడికి నిపా వైరస్ సోకినట్లు నిర్ధరించిన కొన్ని గంటల వ్యవధిలోనే మరణించడం ఆందోళన కలిగిస్తోంది. మళప్పురం జిల్లాలోని పండిక్కడ్‌కు చెందిన 14ఏళ్ల బాలుడికి నిపా వైరస్ సోకినట్లు శనివారం వెల్లడించారు వీణా జార్జ్. పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ఈ విషయాన్ని నిర్ధరించిందని, ప్రైవేటు ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై మిగతా..2లో

## ఏపీలో ప్రభుత్వం మారినా ఇంకా ఇదేం పద్ధతి..?

- కూటమి ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
- సీఎం నారా చంద్రబాబు సంతకం పెట్టడం, కేబినెట్ కూడా ఆమోదించినప్పటికీ ఇంతవరకూ
- ప్రభుత్వం మారి 45 రోజులు దాటింది కూడా..! అయినా సరే ఇంకా పాత వాసనలు పోలేదనే విమర్శలు
- వైసీపీ హయాంలో మారిన డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ పేరును.
- మారని అధికారుల తీరుపై.. ఇష్టానుసారం ప్రకటనలు ఇవ్వడంతో ఉన్నతాధికారులు క్లాస్ తీసుకోగా..



ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని రీతిలో కూటమి ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రభుత్వం మారి 45 రోజులు దాటింది కూడా..! అయినా సరే ఇంకా పాత వాసనలు పోలేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి..! ఎందుకంటే.. సీఎం నారా చంద్రబాబు సంతకం పెట్టడం, కేబినెట్ కూడా ఆమోదించినప్పటికీ ఇంతవరకూ యూనిర్శిటీ పేరు మారకపోవడం గమనార్హం. దీంతో అసలు ఏం జరుగుతోంది..? ఇదంతా పనిగట్టుకునే చేస్తున్నారా..? లేకుంటే మరో కారణం ఏమైనా ఉందా అనే అనుమానాలు కలుగుతున్న పరిస్థితి. వైసీపీ హయాంలో మారిన డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ పేరును.. కూటమి అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌గా మార్చింది. ఇందుకు సీఎం నారా చంద్రబాబుతో పాటు కేబినెట్ ఆమోదం కూడా లభించింది. అయినా ఇంకా ప్రభుత్వ ప్రకటనల్లో మాత్రం పేరు మారలేదు. ఆదివారం నాడు ఓ దిన పత్రికలో డాక్టర్ వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఎండీఎస్ మేనేజ్మెంట్ కోటా, కాంపిటేట్ అథారిటీ కోటా పేరుతో అడ్మిషన్స్‌కు పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది. ఈ ప్రకటనను యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి. రాధికా రెడ్డి రిలీజ్ చేశారు. అయితే.. యూనివర్శిటి పేరు మారిందన్న విషయం రిజిస్ట్రార్ మరిచిపోయారో లేకుంటే ఇంకేం జరిగిందో తెలియట్లేదు కానీ.. మిగతా..2లో

## మూడురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు



- తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు
- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.
- పలుచోట్ల ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది.

తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం వాయువ దిశగా కదులుతూ ఉదయం 8.30 ఒడిశాను ఆనుకొని ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న 12గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా మిగతా..2లో

# రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టు

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్

మూసీని అందంగా ముస్తాబు చేసేందుకు.. మొన్న రూ.50వేలకోట్లు ఖర్చు అవుతుందన్నారని.. నిన్న.. రూ.70వేలకోట్లు వెచ్చిస్తామన్నారని..

తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.80వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది


వివరాలు 2లో..

పుట్టిన గడ్డపై మమకారం లేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. మూసీని అందంగా ముస్తాబు చేసేందుకు.. మొన్న రూ.50వేలకోట్లు ఖర్చు అవుతుందన్నారని.. నిన్న.. రూ.70వేలకోట్లు వెచ్చిస్తామన్నారని.. నేడు.. మిగతా..2లో




## తెలంగాణకు పోటెత్తుతున్న వరద..

వర్షాకాలం ప్రారంభమైన నెల రోజుల తర్వాత భారీ వర్షాలు కురుస్తున్నాయి. నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నదులు, వాగులు, వంకలకు జల కళ సంతరించుకుంది. కృష్ణా పరివాహక ప్రాంతానికి ఇప్పుడిప్పుడే వరద చేరుకుంటుండగా.. గోదావరి పరివాహక జలశయాలు నీటితో కళకళలాడుతున్నాయి. మొన్నటి దాకా ఎండలతో నీరు లేక అడుగంటిన జలశయాలకు భారీగా వరద చేరుకుంటోంది. అయితే కూలిపోయిందని ప్రచారం జరిగిన కాళేశ్వరం మళ్లీ పూర్వరూపం సంతరించుకుంది. మేడిగడ్డ బ్యారేజ్ భారీ వరదతో కళకళలాడుతోంది. 85కు 85 గేట్లు తెరచుకోవడంతో వరద కిందకు వెళ్తోంది. గోదావరి పరివాహకంలోని అన్ని ప్రాజెక్టులకు భారీగా వరద చేరుతోంది.

# 36రాజకీయ హత్యలు జరిగాయని మాజీ ముఖ్యమంత్రి జగన్

## ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత



- నూతన ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న జగన్‌పై చర్యలు తీసుకుంటామని అనిత హెచ్చరించారు.
- 36హత్యలు జరిగాయని జగన్ చెప్తున్నారు,
- ఏపీ ప్రభుత్వాన్ని ఎవరైనా టార్గెట్ చేసి ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు
- వినుకొండలో రషీద్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన జగన్ రాజకీయాలు
- ఏపీ ప్రభుత్వాన్ని ఎవరైనా టార్గెట్ చేసి ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు

## తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.25 కోట్లు



వేంకటేశ్వరాస్వామిని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్న భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి.

భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 4.25 ఆదాయం వచ్చిందన్నారు.

తిరుమల లో భక్తుల రద్దీ కొనసాగుతుంది.

## గురు పౌర్ణమి ఎందుకు జరుపుకుంటారు..

2లో




- మన దేశంలో హిందువులకు ఎన్నో పండుగలు ఉన్నాయి.
- పండుగల్లో గురు పౌర్ణమి పండుగ ఒకటి.
- గురువులకు కృతజ్ఞత చెప్పుకునేందుకు జరుపుకునే పండుగ.

మన దేశంలో హిందువులకు ఎన్నో పండుగలు ఉన్నాయి. అలాంటి పండుగల్లో గురు పౌర్ణమి పండుగ ఒకటి. ఈ పర్వదినాన్ని ఎంతో ప్రత్యేకమైన, పవిత్రమైన పండుగగా జరుపుకుంటారు. ఏటా హిందూ సంప్రదాయం ప్రకారం.. ఈ పండుగ ఆషాఢ పౌర్ణమి తిథి రోజున వస్తుంది. మిగతా..2లో

## బంగ్లా బాధితులకు ఆశ్రయం..

- హింసాత్మక ఘటనలను అడ్డుకొనేందుకు దేశవ్యాప్తంగా కర్ఫ్యూ
- ఆదివారం కోల్‌కతాలో నిర్వహించిన మైత్రీస్ ర్యాలీలో ఆమె పాల్గొన్నారు.
- పొరుగు దేశం నుంచి వచ్చే శరణార్థులను గౌరవించాలని గతంలో ఐక్య రాజ్య సమితి చేసిన తీర్మానం



కోల్‌కతా, జులై 21: రిజర్వేషన్ల సంస్కరణ కోసం జరుగుతున్న అల్లర్లతో బంగ్లాదేశ్ అతలాకుతలం అవుతుంది. హింసాత్మక ఘటనలను అడ్డుకొనేందుకు దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించినా.. మిగతా..2లో

# వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా యాసిఫ్

-ఆదివారం తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శృతి ముకూరి

-వెయిట్ లిఫ్టింగ్ తో శారిరక దారుఢ్యం పెంపొందించుకోవడం తోపాటు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఏర్పడుతుంది.



జనగామ (జనం రిపోర్టర్) : తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షునిగా ఎండీ యాసిఫ్ నియామ కమయ్యారు. వెయిట్ లిఫ్టింగ్ తో శారిరక దారుఢ్యం పెంపొందించు కోవడం తోపాటు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఏర్పడుతుంది. ఆదివారం తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శృతి ముకూరి నుంచి నియామాక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించడం సంతోష కరమని మరింత ఉత్సహంతో పని చేస్తానని తెలిపారు.

## బంగ్లాదేశ్ అల్లకల్లోలం..




ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోటా అంశం బంగ్లాదేశ్‌ను అగ్నిగుండంగా మార్చింది. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో కర్ఫ్యూ వంటి కఠిన ఆంక్షలు అమలవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ సైన్యం కూడా అప్రమత్తమైంది. అక్కడ ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రకటించింది. " ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో బీఎస్ఎఫ్ కూడా ఆందోళన చెందుతోంది. ప్రస్తుత పరిస్థితిని అసాంఘిక శక్తులు ఆసరాగా చేసుకునే అవకాశాలున్న నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశాం" అని బీఎస్ఎఫ్ త్రిపుర విభాగం ఇన్‌స్పెక్టర్ జనరల్ పటేల్ పీయూష్ పురుషోత్తం దాస్ పేర్కొన్నారు. సంసిద్ధతలో భాగంగా భారీ సంఖ్యలో సైనిక బలగాలు, సీనియర్ ఉన్నతాధికారులందర్నీ సరిహద్దులో మోహరించామని చెప్పారు.

# మూడురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు

(మొదటి పేజి తరువాయి..)

వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని పేర్కొంది. రుణపవన ద్రోణి సగటు సముద్రమట్టం వద్ద జైసల్మేర్, కొటా, గుణ, మాండ్లా, ఇంటీరియర్ ఒడిశా, ఛత్తీస్‌గఢ్.. తూర్పు-ఆగ్నేయ బంగాళాకాతం మీదుగా అల్పపీడనం మధ్యగా వెళ్తుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల మూడురోజు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలుచోట్ల ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లా భారీ వర్షాపాతం నమోదైంది. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, హన్మకొండ, ములుగు, ఆదిలాబాద్‌లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. మరికొద్ది జిల్లాల్లో మోస్తరు వాన కురిసింది. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా వెంపల్లెలో 18.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. అలాగే, ముప్కల్‌లో 12.5, అలూర్‌లో 15, నవీపేటలో 11.8, రేంజల్‌లో 11.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా మామడలో 13.8, ఖానాపూర్‌లో 11.9, ములుగ జిల్లా మల్లంపల్లిలో 12.7 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# గురు పౌర్ణమి ఎందుకు జరుపుకుంటారు..

(మొదటి పేజి తరువాయి..)

ఆషాఢ పౌర్ణమి తిథి రెండు రోజులు.. అంటే మిగులు తగులుగా వచ్చింది. అంటే పౌర్ణమి తిథి జూలై 20న సాయంత్రం 5:59 గంటలకు ప్రారంభమై జూలై 21న మధ్యాహ్నం 03:46 గంటలకు ముగుస్తుంది. హిందూ సంప్రదాయం ప్రకారం సూర్యోదయం సమయంలో ఉన్న తిథిని పరిగణలోకి తీసుకుంటారు. కాబట్టి ఆషాఢ పౌర్ణమి తిథి సూర్యోదయం జూలై 21న ఉదయం 05:37 గంటలకు జరుగుతుంది. కాబట్టి జూలై 21న గురు పౌర్ణమి వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ గురు పౌర్ణమి ప్రత్యేకత ఏమిటి..? ఈ పర్వదినాన్ని ఎందుకు జరుపుకుంటారు..? తదితర వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..

గురు పౌర్ణమి ప్రత్యేకత ఏమిటి..?

ఈ గురు పౌర్ణమి పండుగకు ఒక ప్రత్యేకత ఉన్నది. ఇది గురువులకు కృతజ్ఞత చెప్పుకునేందుకు జరుపుకునే పండుగ. ఎందుకంటే సనాతన హైందవ ధర్మంలో తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుకే దక్కింది. పైగా ఈ సృష్టిలో మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతిక్షణం ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు. అందులో కొంత తల్లిదండ్రుల వద్ద నేర్చుకుంటే మిగిలినదంత గురువు దగ్గరే నేర్చుకుంటాడు. అందుకే గురువును.. 'గురు బ్రహ్మ.. గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః' అని కీర్తిస్తారు. సంస్కృతంలో 'గు' అనే శబ్దానికి చీకటి అని అర్థం. 'రు' అంటే తేజస్సు అని అర్థం. అంటే అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానం అనే వెలుగుని ప్రసాదించేవాడే గురువు అని అర్థం. మన గమ్యానికి దారి చూపించేవాడే గురువు. మనకు తెలియని విషయాలను చెప్తూ.. అజ్ఞానాన్ని తొలగించే జ్ఞాన సంపన్నుడు, గుణసంపన్నుడుగా గురువు ఉంటాడు. పురణాల ప్రకారం గురు పూర్ణిమ రోజునే వ్యాస మహర్షి జన్మించాడట. అందుకే ఈ గురు పౌర్ణమిని వ్యాస పూర్ణిమి అని కూడా అంటారు. ఆయన జన్మదినాన్ని ఒక మహా పర్వదినంగా జరుపుకోవడం తరతరాలుగా కొనసాగుతోంది. ఈ రోజున గురు భగవానుడిని, వ్యాస మహర్షిని పూజించే వారికి అష్టైశ్వర్యాలు కలుగుతాయి. అందుకే ఈ రోజున గురువులను నమస్కరించి పూజించుకోవాలి.

# తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.25 కోట్లు

(మొదటి పేజి తరువాయి..)

తిరుమల : తిరుమల లో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరాస్వామిని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్న భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 16-18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 83,538 మంది భక్తులు దర్శించుకోగా 30,267 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 4.25 ఆదాయం వచ్చిందన్నారు.

తిరుమలలో శాస్త్రోక్తంగా జీయంగార్ల చాతుర్మాస దీక్ష సంకల్పం

తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయంగారి నేతృత్వంలో చాతుర్మాస దీక్ష సంకల్పం జరిగింది. ఈ సందర్భంగా పెద్దజీయర్‌స్వామి మాట్లాడుతూ, వైష్ణవ సంప్రదాయకర్త రామానుజాచార్యుల పారంపర్యంలో చాతుర్మాస దీక్ష విశేషమైందన్నారు. ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి రోజున మేల్కొంటారని తెలిపారు. కావున ఈ నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాస్యం అంటారని, చాతుర్మాస వ్రతం ప్రాచీనకాలం నుండి ఆచరణలో ఉన్నట్లు పురాణాల ద్వారా తెలుస్తోందని వివరించారు. శ్రీవారి ఆలయ మహద్వారం వద్ద టీటీడీ ఈవో జె.శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జీయంగార్లు శ్రీవారిని దర్శించుకున్న తరువాత పెద్దజీయంగారికి మేల్‌చాట్ వస్త్రాన్ని, చిన్నజీయంగారికి ఉల్ చాట్ వస్త్రాన్ని బహూకరించారు.

# కేరళలో నిపా వైరస్ కలకలం సృష్టిస్తోంది.

(మొదటి పేజి తరువాయి..)

ఆ బాలుడు చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. బాధితుడిని కోజికోడ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించనున్నట్లు తెలిపారు. అతడికి ఎవరెవరు దగ్గరగా వచ్చారన్నది ఆరా తీస్తున్నట్లు చెప్పారు. ఇంతలోనే బాలుడు మృతిచెందాడు. అంతర్జాతీయ నిబంధనలు పాటించి అంత్యక్రియలు నిర్వహిస్తామని వీణాజార్జ్? చెప్పారు. దీనిపై బాలుడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. కాగా, నిపా వైరస్ ఇన్ఫెక్షన్ అనేది పందులు, గబ్బిలాలు వంటి జంతువులు, పక్షుల నుంచి మనుషులకు వ్యాపించే జూనోటిక్ వ్యాధి. నిపా సాధారణంగా జంతువుల నుంచి లేదా కలుషితమైన ఆహారం ద్వారా మానవులకు వ్యాపిస్తుంది, అయితే ఇది నేరుగా వ్యక్తుల మధ్య కూడా వ్యాపిస్తుంది. దీని లక్షణాలలో తీవ్రమైన జ్వరం, వాంతులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్ ఉన్నాయి. అయితే తీవ్రమైన సందర్భాల్లో మూర్ఛలు, మెదడు వాపులు ఉండవచ్చు. దీని ఫలితంగా కోమాలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉంది కాగా, నిపాకు వ్యాక్సిన్ లేకపోవడం గమనార్హం.

# రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టు

(మొదటి పేజి తరువాయి..)

రూ.1.50లక్షలకోట్లు వెచ్చిస్తామంటున్నారన్నారు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.80వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్ మరి.. సుందరీకరణకే రూ.1.50లక్షల కోట్లు ఖర్చు చేస్తుందా? అంటూ విమర్శించారు. ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందరు.. నిల్వ ఉంచే టీఎంసీలెన్ని.. సాగులోకి వచ్చే ఎకరాలెన్ని.. పెరిగే పంటల దిగుబడి ఎంత.. తీర్చే పారిశ్రామిక అవసరాలెంత.. కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని.. అంటూ నిలదీశారు. చివరిదశలో ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి.. కోల్డ్ స్టోరేజీలోకి నెట్టి మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం అంటూ ధ్వజమెత్తారు. లండన్‌లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? గేమ్ ప్లాన్ ఏంటీ? ముఖ్యమంత్రి గారూ అంటూ ప్రశ్నించారు. మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యమని.. మూసీ ప్రాజెక్టును చేపట్టాల్సిందేనని.. సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాల్సిందేనన్న కేటీఆర్.. మాటల దశలోనే ఉన్న ప్రాజెక్టులో మూటలు పంచుకునే పని షురూ చేస్తే సహించమని స్పష్టం చేశారు. తట్టెడు మన్ను తీయకముందే.. కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే భరించమని.. 'మూసీ రివర్ ఫ్రంట్' పేరుతో బ్యాక్ డోర్‌లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోందని.. కుంభకోణాల కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాతపెడుతుందంటూ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు.

# ఏపీలో ప్రభుత్వం మారినా ఇంకా ఇదేం పద్ధతి..?

(మొదటి పేజి తరువాయి..)



ప్రకటన అలాగే ఇవ్వడంతో పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. మారని అధికారుల తీరుపై.. ఇష్టానుసారం ప్రకటనలు ఇవ్వడంతో ఉన్నతాధికారులు క్లాస్ తీసుకోగా.. మరోసారి పునరావృతం కాకుండా చూసుకుంటామని వివరణ ఇచ్చుకున్నట్లు తెలిసింది.

### నాటి నుంచి నేటి వరకూ..!

వాస్తవానికి.. వైసీపీ హయాంలో పనిచేసిన ఐఏఎస్, ఐపీఎస్.. అధికారులు, ఉన్నతాధికారులు, యూనివర్శిటీ వీసీలు ఇలా ఎక్కడా పాత వాసనలు లేకుండా ఇప్పుడిప్పుడే కూటమి సర్కార్ ప్రక్షాళన చేస్తూ వస్తోంది. ఆ మధ్య జీపీఎస్ జీవో, గెజిట్ రిలీజ్ వ్యవహారంలో ఎంత రాద్ధాంతం జరిగిందో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఆఖరికి విచారణ చేయాల్సి వచ్చింది. ఇప్పుడు కూడా రిజిస్ట్రార్ తీరుతో మరోసారి పాత వాసన అనేది బయటపడింది. అందుకే.. ఇకపై ఎలాంటి ప్రకటన అయినా, జీవోలు, గెజిట్‌ల విషయంలో ఒకటికి పదిసార్లు క్రాస్ చెక్ చేసుకుని ఉన్నతాధికారుల అనుమతితో రిలీజ్ చేయాలని అన్ని విభాగాలకు సమాచారం క్లియర్ కట్‌గా వెళ్లిందని తెలిసింది.

# తెలంగాణకు పోటెత్తుతున్న వరద..

(మొదటి పేజి తరువాయి..)




కాళేశ్వరం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలకమైన మేడిగడ్డ వద్ద ఉధృతంగా గోదావరి ప్రవహిస్తోంది. కాళేశ్వరం పుష్కర ఘాట్లకు నేరు చేరింది. కాళేశ్వరం గోదావరి వద్ద నీటిమట్టం 8.500 మీటర్ల ఎత్తున ప్రవహిస్తోంది. లక్ష్మీ బ్యారేజ్‌కి భారీగా నీటి ప్రవాహం కొనసాగుతోంది. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ 85 గేట్లు ఎత్తి 3,73,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల. ఇన్ ఫ్లో , ఔట్ ఫ్లో 3,73,500 క్యూసెక్కులు ఉంది.

లక్ష్మీ బ్యారేజ్ పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 16.17 టీఎంసీలు

హైదరాబాద్ ప్రజలకు బిగ్ అలర్ట్.. 2 రోజులు ఎంఎంటీఎస్ రైళ్లు బంద్

భద్రాచలం కొన్ని రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షలు పడటంతో వాగులు, వంకలు వర్షం నీటితో ముంచెత్తిపోతున్న తరుణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతుంది. గంటగంటకు క్రమేపి గోదావరి నీటిమట్టం పెరగటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 37.8 అడుగులు దాటి ప్రవహిస్తుంది. 43 అడుగులకు చేరితే ఒకటో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో ముందు జాగ్రత్తగా గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉంచారు. దిగువ ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ జీతిస్ వి పాటేల్ ఆలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### మిడ్‌మానేర్ ప్రాజెక్టు

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రాజరాజేశ్వర జలాశయం (మధ్య మానేరు)కు 525 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలాశయానికి మానేరు, మూల వాగుల నుంచి వరద చేరుతోంది.పూర్తి సామర్థ్యం 27.5 టీఎంసీలు (318 మీటర్లు)

ప్రస్తుత నీటి నిల్వ 5.61 టిఎంసీలు (305.33 మీటర్లు)

నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్ట్‌కు వరద నీరు చేరుతుంది. వరద ఇన్ ఫ్లో 19,686 క్యూసెక్కులు వస్తుంది. దీంతో నాలుగు గేట్లను ఎత్తివేసిన అధికారులు దిగువకు 18,227 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కొద్ది రోజుల కిందట ఎండిపోయి కడెం ప్రాజెక్టు వెలవెలపోగా.. ఇప్పుడు వరదతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2022, 23లలో కడెం ప్రాజెక్టు పూర్తిగా నిండిపోయి ప్రమాదకర స్థితికి చేరుకున్న విషయం తెలిసిందే. రెండేళ్లు కడెం ప్రాజెక్టు భయానక పరిస్థితికి చేరుకున్న నేపథ్యంలో అధికారులు కడెం ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేశారు. అయినా కూడా పరివాహక రైతుల్లో ఆందోళన నెలకొనే ఉంది.

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ 80.5 టీఎంసీలు ప్రస్తుతం 19.185 టీఎంసీలు పూర్తి స్థాయి నీటిమట్టం 1067.40 మీటర్లు ప్రస్తుతం 332.53 మీటర్లు ఇన్‌ఫ్లో 18,518 క్యూసెక్కులు నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమాచారం ఇన్ ఫ్లో : నిల్ ఔట్ ఫ్లో : 9,874 క్యూసెక్కులు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు ప్రస్తుతం504.50 అడుగులు పూర్తిస్థాయి నీటి నిల్వ 312.5050 టీఎంసీలుప్రస్తుతం122.5225 టీఎంసీలు పియదర్శిని జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ 9.657 టీఎంసీలు ప్రస్తుతం 7.645 టీఎంసీలు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు ప్రస్తుతం 317.500 మీటర్లు శ్రీశైలం ప్రాజెక్టు ఇన్ ఫ్లో 90,800 క్యూసెక్కులు స్పిల్ వే 17 గేట్లు ఎత్తివేత 66,810 క్యూసెక్కులు విద్యుత్ ఉత్పత్తి: 33,084 క్యూసెక్కులు శ్రీశైలం అవుట్ ఫ్లో:- 99,894 క్యూసెక్కులు పూర్తిస్థాయి అవుట్ ఫ్లో:- 1,04,416 క్యూసెక్కులు

# 36రాజకీయ హత్యలు జరిగాయని మాజీ ముఖ్యమంత్రి జగన్

(మొదటి పేజి తరువాయి..)



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 36రాజకీయ హత్యలు జరిగాయని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా మండిపడ్డారు. నూతన ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న జగన్‌పై చర్యలు తీసుకుంటామని అనిత హెచ్చరించారు. 36హత్యలు జరిగాయని జగన్ చెప్తున్నారు, వాటి వివరాలు ఆయన ఇవ్వగలరా? అంటూ ఆమె సవాల్ విసిరారు. రాజకీయ హత్యల వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి జగన్ ఇవ్వాలని, లేకుంటే ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

దమ్ముంటే అసెంబ్లీకి జగన్ రావాలి..

ఏపీ ప్రభుత్వాన్ని ఎవరైనా టార్గెట్ చేసి ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత హెచ్చరించారు. మైకు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తే చట్టం ఎందుకు ఊరుకోవాలని ఆమె ప్రశ్నించారు. రాజకీయ హత్యలు జరిగాయంటూ నోటికొచ్చిన నంబర్ చెప్పేస్తే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా తప్పించుకునేందుకే ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని ఢిల్లీలో జగన్ ధర్నా చేయబోతున్నట్లు ఆమె చెప్పుకొచ్చారు. ఆయనకు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీలో శాంతి భద్రతలపై మేము ప్రవేశపెట్టే శ్వేతపత్రంపై జగన్ చర్చించగలరా?, తప్పుడు ప్రచారం చేయడం ఆయనకు అలవాటుగా మారిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు ఇంకా తన మాట నమ్ముతారనే భ్రమలో ఆయన ఉన్నారని హోంమంత్రి అనిత ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిపై మాజీ మంత్రి జోగి రమేశ్ దాడి చేశారని, జై జగన్ అని అనలేదని చంద్రయ్య అనే టీడీపీ కార్యకర్తను దారుణంగా పీక కోసి చంపేశారని ఆమె గుర్తు చేశారు. రోడ్డు మీద పరదాలు కట్టడానికి, చెట్లు నరకడానికి, టీడీపీ నేతలను వేధించడం కోసం మాత్రమే పోలీసులను జగన్ వాడుకున్నారు. నెల రోజుల కాలంలో మేం ఎక్కడన్నా వైసీపీ నేతలను హౌస్ అరెస్టులు చేశామా?. అడుగడుగునా అడ్డుకున్న వైసీపీది ఆటవిక పాలనా లేక యథేచ్ఛగా రోడ్డు మీద తిరుగుతున్నా జగన్‌ను అడ్డుకోని మాదా ఆటవిక పాలన? అంటూ ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో దిశా పోలీస్ స్టేషన్ ప్రారంభించిన సాయంత్రమే గ్యాంగ్ రేప్ జరిగింది. నేరాలు, హత్యలు, అత్యాచారాలపై సీఎంగా ఉన్నప్పుడు ఒక్కసారైనా స్పందించారా?. లా అండ్ ఆర్డర్, గంజాయిపై ఒక్కసారైనా సమీక్ష జరిపారా అంటూ అనిత ప్రశ్నల వర్షం కురిపించారు.

### వివేకా హత్యపై మాట్లాడగలరా?

వినుకొండలో రషీద్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన జగన్ రాజకీయాలు మాట్లాడారే తప్ప కనీసం బాధిత కుటుంబానికి ఒక్క రూపాయి కూడా అందజేయలేదని హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన సంపాదించిన అక్రమ ఆస్తిలో నుంచి డబ్బులు ఇవ్వలేకపోయిన జగన్‌కు బాధిత కుటుంబంపై ప్రేమ ఉందంటే ఎవరు నమ్ముతారంటూ ఆమె ప్రశ్నించారు. సీఎంగా ఆయన పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. అమరావతిలో ఉన్న పాపానికి ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణానికి గత ప్రభుత్వం డబ్బులు కూడా ఇవ్వలేదు. ఢిల్లీలో జగన్ కూర్చొని వివేకా హత్య గురించి చెప్పగలరా?. చంద్రబాబుపై రాళ్లు వేసి భావ ప్రకటన స్వేచ్ఛ అని కామెంట్లు చేసిన వైసీపీ నేతలా మమ్మల్ని విమర్శిస్తోందని ఆమె దుయ్యబట్టారు. గతంలో ఏం జరిగిందో గుర్తు చేసుకో పులివెందుల ఎమ్మెల్యే అంటూ ఆమె వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

ఐదేళ్లపాటు రాజారెడ్డి రాజ్యాంగం!

ఏపీలో గత ఐదేళ్లలో అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని హోంమంత్రి ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, విజయసాయి రెడ్డి అంశాన్ని పక్కకు పెట్టేందుకే రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయంటూ జగన్ హడివిడి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం మీద కావాలనే నిందలు వేస్తున్నారు. రాజకీయ హత్యలు కేవలం 4మాత్రమే జరిగాయని, బాధితుల్లో ముగ్గురు టీడీపీ నాయకులే ఉన్నట్లు ఆమె చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన నెల రోజుల్లోనే జగన్‌కు అధికార కాంక్ష పట్టుకుంది. చంపుకోవడం తప్పు దాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. సీఎం కుర్చీలో కూర్చోవడం కోసం బాబాయి హత్య, కోడికత్తి డ్రామా నడిపారు. ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తే జగన్‌పై కూడా కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. జగన్ అకృత్యాలపై మేము కూడా ఢిల్లీలో మాట్లాడతాం. వినుకొండ ఘటనపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై కేసు నమోదు చేస్తామని హోం మంత్రి అనిత హెచ్చరించారు.

# బంగ్లా బాధితులకు ఆశ్రయం.

(మొదటి పేజి తరువాయి..)



ఆ దేశంలో అల్లర్లు మాత్రం ఆగడం లేదు. అలాంటి వేళ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ కీలక ప్రకటన చేశారు. ఆదివారం కోల్‌కతాలో నిర్వహించిన మైత్రీస్ ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ మాట్లాడారు.

శ్రీ విద్యా పీఠంలో గురుపౌర్ణమి వేడుకలు

బంగ్లాదేశ్ హింసలో బాధితులుగా మారిన వారు పశ్చిమ బెంగాల్ వస్తే.. ఆశ్రయం కల్పిస్తామని వారికి భరోసా ఇచ్చారు. బాధితులు తమ తలుపు కొడితే.. వారికి ఆశ్రయం కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అయితే బంగ్లాదేశ్ వేరే దేశమని చెప్పారు. ఆ దేశం గురించి తానేమి మాట్లాడ లేనన్నారు. దీనిపై భారత ప్రభుత్వం మాట్లాడుతోందని మమతా బెనర్జీ పేర్కొన్నారు. అయితే పొరుగు దేశం నుంచి వచ్చే శరణార్థులను గౌరవించాలని గతంలో ఐక్య రాజ్య సమితి చేసిన తీర్మానాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

బీజేపీతోపాటు ఎల్జీపై మళ్లీ మండిపడ్డ ఆప్

హింసాత్మకంగా మారిన బంగ్లాదేశ్‌లోని బంధువులు వద్ద చిక్కుకున్న బెంగాల్ నివాసితులకు తాను అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా మమత హామీ ఇచ్చారు. ఈ ర్యాలీలో సమాజావాదీ పార్టీ అధినేత, ఎంపీ అఖిలేష్ యాదవ్ సైతం పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఆయన మోదీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

### జగన్ పాలనలో అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

1971లో దేశ స్వాతంత్ర్యంలో పాల్గొన్న సమరయోధుల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో బంగ్లాదేశ్ ప్రభుత్వం 30 శాతం రిజర్వేషన్లను కల్పిస్తుంది. ఈ 30 శాతం కోటాపై దేశవ్యాప్తంగా చాలా కాలంగా విమర్శలు అయితే వెల్లువెత్తుతున్నాయి. అయితే ఆ విధానానికి స్వస్తి పలికి.. ప్రతిభకు పట్టం కట్టాలన్న డిమాండ్ ఆ దేశంలో రోజు రోజుకు తీవ్రమవుతుంది. అందులోభాగంగా పలు విశ్వవిద్యాలయాల విద్యార్థులు దేశవ్యాప్త ఆందోళనకు పిలుపు నిచ్చారు. ఆ ఆందోళనలో విద్యార్థులతోపాటు ప్రజలు సైతం భారీగా పాల్గొంటున్నారు. అయితే ఈ ఆందోళన హింసాత్మకంగా మారింది. దీంతో ఈ అల్లర్లలో దేశవ్యాప్తంగా 104 మంది మరణించారు. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. మరోవైపు బంగ్లాదేశ్‌లోని భారతీయ విద్యార్థులు వెయ్యి మంది భారత్‌లని తమ తమ స్వస్థలాలకు క్షేమంగా చేరుకున్నారు.

# రికార్డు సృష్టించనున్న నిర్మలమ్మ




న్యూఢిల్లీ, జులై 21: వరుసగా ప్రధానిగా నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం ద్వారా నెహ్రూ రికార్డును సమం చేశారు. అలాగే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సైతం సరికొత్త చరిత్ర సృష్టించనున్నారు. వరుసగా ఆమె ఏడోసార్లు బడ్జెట్‌ను నేరుగా సభలో ప్రవేశపెట్టబోతున్నారు. దీంతో గతంలో వరుసగా ఆరుసార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ రికార్డును నిర్మలమ్మ అధిగమించబోతున్నారు.

ఇంటర్‌నెట్ సేవలు కట్..!

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రెండో రోజు.. అంటే మంగళవారం జులై 23న లోక్‌సభలో 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్నారు. 2019లో ప్రధానిగా నరేంద్ర మోదీ రెండో సారి బాధ్యతలు చేపట్టారు. ఆయన కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి నేటి వరకు వరుసగా ఆమె ఆరు బడ్జెట్‌లను ఆమె ప్రవేశపెట్టారు.

బంగ్లా బాధితులకు ఆశ్రయం.. కీలక ప్రకటన

అయితే ఈ ఏడాదిలో సార్వత్రిక ఎన్నికల జరిగాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరిలో నిర్మల మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం విధితమే. అయితే 1959 నుంచి 1964 మధ్య మొరార్జీ దేశాయ్ వరుసగా ఆరు సార్లు కేంద్ర బడ్జెట్‌ను నేరుగా సభలో ప్రవేశపెట్టారు. ఈ ఏడాది ఎన్నికలు జరగడంతో.. మోదీ ప్రభుత్వం ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది.

శ్రీ విద్యా పీఠంలో గురుపౌర్ణమి వేడుకలు

కానీ సార్వత్రిక ఎన్నికల్లో సైతం మళ్లీ ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. దీంతో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. అయితే బీజేపీలోకి పలువురు అగ్రనేతలకు ప్రధాని మోదీ పాత శాఖలనే కేటాయించడం గమనార్హం. దీంతో నిర్మలా సీతారామన్ మళ్లీ ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

బీజేపీతోపాటు ఎల్జీపై మళ్లీ మండిపడ్డ ఆప్

ఇక 75 ఏళ్ల భారతావనిలో పలువురు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రులుగా వ్యవహరించినా.. నిర్మల, మొరార్జీ దేశాయ్‌లా వారంతా వరుసగా బడ్జెట్ ప్రవేశపెట్టక పోవడం గమనార్హం. దేశస్వాతంత్ర్యానంతరం తొలి బడ్జెట్‌ను ఆర్కే షణ్ముగం చారీ ప్రవేశపెట్టారు. ఇక నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి కేబినెట్‌లలో ఆర్థిక మంత్రిగా పని చేసిన మొరార్జీ దేశాయ్ మొత్తం 10 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. అలాగే పి. చిదంబరం.. మొత్తం 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. అదే విధంగా ప్రణబ్ ముఖర్జీ సైతం 8 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ అయితే 5 సార్లు సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు.

## డోర్నకల్ అసెంబ్లీ యూత్ సెక్టార్ ఇంచార్జ్ గా నియమితులైన మాలోతు రమేష్ నాయక్..



కురవి మండలం(గౌతమ్ న్యూస్): లింగ్యా తండ(బి) గ్రామానికి చెందిన మాలోత్ రమేష్ నాయక్ గారు ఆదివారం విలేకరుల సమావేశంలో రమేష్ నాయక్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఇండియన్ యూత్ కాంగ్రెస్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో డోర్నకల్ అసెంబ్లీ సెక్టార్ ఇంచార్జ్ గా బాధ్యత ఇచ్చిన అధిష్టానానికి, డోర్నకల్ శాసన సభ్యులు ప్రభుత్వం విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ గారికి అదేవిధంగా రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ శివసేన రెడ్డి అన్న గారికి డోర్నకల్ యూత్ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అసెంబ్లీలో అమలు అయ్యే విధంగా చూడాలి

### ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి

### ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బొౖరాజు లింగన్న



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీనియర్ ఉద్యమ కారుడు, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొౖరాజు లింగన్న అధ్యక్షతన "మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల ఫోరం" ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. జులై 23న జరగబోయే అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తీర్మానించాలని మహబూబాద్ జిల్లా తరఫున డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం. ప్రతి ఉద్యమకారునికి పెన్షన్, మిగతా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా ఉద్యమకారులను గుర్తించుటకు ప్రత్యేక కమిటీని వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును కూడా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల వల్లనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా కానీ ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇస్తే ఆ పార్టీ చరిత్రలో నిలిచిపోతుంది అని, ఉద్యమకారుల డిమాండ్స్ నెరవేర్చకపోతే తెలంగాణ ఉద్యమ చరిత్రలో చరిత్ర హీనులుగా నిలిచిపోతారు అని ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బొౖరాజు లింగన్న అన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ దొరికింది

### ఎస్. ఐ... చిరంజీవి



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లో గత నెలలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ , ని సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ట్రాస్ చేసి,కుంట అజయ్,ఆర్/ఓ ఇందిరానగర్, అనే బాధితునికి ఆదివారం రోజున అప్పగింజనైనది.. ఎస్. ఐ. చిరంజీవి తెలిపారు

## భారీ వర్షాలు సీజనల్ వ్యాధులు



నల్లబెల్లి(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు వరదల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు నర్సంపేట నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని లోతట్టు ప్రాంతాలు శిథిలావస్థ ఇళ్లలోని వారు సురక్షిత ప్రాంతాలకు గాని పునరావాస కేంద్రాల గాని అధికారులు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు అన్నారు సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందే కోరారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



నల్లబెల్లి(గౌతమ్ న్యూస్): నేడు నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి ఇందులో భాగంగా ఉదయం 6 గంటల నుండి పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి కాకడ హారతి, అభిషేకాలు ,అర్చనలు మధ్యాహ్నం హారతి ,అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఆలయ ధర్మకర్త కొత్తపల్లి జీవన్ ఆధ్వర్యంలో పూజాధి కార్యక్రమాలు జరిగాయి మురళి స్టూడియో - ఫ్లెక్స్ ప్రింటింగ్ యామిని రైస్ మిల్ మల్లాడి జైపాల్ రెడ్డి కొత్తపెల్లి జీవన్ బాగ స్వామ్యంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం అన్నప్రసాద వితరణ జరిగినది ఇట్టి కార్యక్రమంలో మల్లాడి జయపాల్ రెడ్డి పడాల మురళి, ప్రసాద్ ,బద్రీనాథ్ ,సతీష్ ,రమేష్, మనోజ్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు



ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునాగారం సాయిబాబా దేవాలయంలో అభిషేకాలు, పూజలు,మధ్యాహ్న హారతి,మహా అన్నదానం. మండలం కేంద్రంలోని శ్రీ,షిర్డీసాయి దేవాలయం లో, ఆదివారం గురుపూర్ణిమ సందర్భంగా,ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ బాను ప్రకాష్ శర్మ,కమిటీ ఆధ్వర్యంలో, భక్తుల సహకారంతో,ఉదయం నుండి సాయి నాధునికి, అభిషేకాలు,అర్చనలు,పలువురు దేవతా మూర్తులకు పూజలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి, అనంతరం దూప, దీప నైవేద్యాలు సమర్పించారు. వర్షాలను సైతం, లెక్క చేయకుండా గ్రామస్తులు, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయాన్ని ,మామిడి ఆకుల తోరణాలతో,పూలతో సుందరీ కరంగా అలంకరించారు. విచ్చేసిన భక్తులకు అర్చకులు బాను ప్రకాష్ శర్మ, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అలాగే ఈరోజు ప్రత్యేకంగా, గురువులను స్మరించుకోవడం ఆనవాయితీ,రామాలయం అర్చకులు నాగేశ్వరరావు శర్మను ఈ సందర్భంగా సన్మానించి,కొనియాడారు.పలువురికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అంతేకాకుండా స్థానిక వివేకా నంద పాఠశాలలో ,చదువుకున్న విద్యార్థులు, కూడా వారి గురువు అయినందున చైర్మన్ ప్రభాకర్ ను కూడా సన్మానించారు.అనంతరం మహా





అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమనికి భక్తులు, మహిళలు 1500 మందికి పైగా పాల్గొని విజయ వంతం చేసినారు. రాత్రి వేళ పురవీధుల్లో బాబా పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి బచ్చు. సతీశ్,కోశాధికారి వెంకట్రావు,సహాయ కార్యదర్శి గంజి.రమేష్,భజన మండలి కన్వీనర్ లు,మైనర్ బాబు,దయాకర్, లక్ష్మణ్,ఆలయ పర్యవేక్షకులు నర్సింహా చారి,సభ్యులు సతీశ్,తిరుపతి, ప్రశాంత్, భరత్, పెద్దలు బచ్చు సత్యనారాయణ, బాలయ్య,మాధవ్, స్వామి,మహిళా మండలి సభ్యులు, లలిత, సమ్మక్క,ఆయా పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ క్రెడిట్ కార్డు రైతులకు వరం!!

### ఆచరణలో అమలు చేయని కేంద్రం!!

### క్రెడిట్ కార్డ్ గురించి రైతులకు అవగాహన శూన్యం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): దేశంలో రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ అందులో ముఖ్యమైన రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని 1998 సంవత్సరంలో ప్రవేశపెట్టింది, కానీ దేశంలో రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు వల్ల లాభాలు ఉపయోగాలు గురించి తెలవకపోవడం బాధాకరం కిసాన్ క్రెడిట్ కార్డ్ విధివిధానాలు సంబంధిత బ్యాంక్ అధికారులు కూడా రైతులకు




తెలియజేపకపోవడంలో ఇప్పటివరకు కిసాన్ క్రెడిట్ కార్డు రైతులు పొందలేక వ్యవసాయ పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఆత్మహత్యలు చేసుకుంటున్నా కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ప్రభుత్వాలుగా చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నాయని విమర్శలు వస్తున్నాయి, రైతుల వ్యవసాయ పెట్టుబడుల కోసం ఎలాంటి షరతులు, గ్యారంటీలు పెట్టకుండా నేరుగా మూడు లక్షల రూపాయల వరకు పంట రుణాన్ని కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులు నేరుగా ఏటీఎం సెంటర్లలో కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా డ్రా చేసుకొని వ్యవసాయ పెట్టుబడుల కోసం ఎరువులు, క్రిమి సమారక మందులు, వ్యవసాయ కూలీల ఖర్చులు, దుక్కి దున్నే నుంచి పంట చేతికొచ్చే వరకు రైతులు ఎలాంటి వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా ఉండాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం అర్థంపర్థం లేకుండా అయోమయంలో పడిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, కిసాన్ క్రెడిట్ కార్డ్ కాల పరిమితి ఐదు సంవత్సరాల వరకు ఉంటుందని ఈ కార్డు ద్వారా రైతులు బ్యాంకులకు వెళ్ళవకుండా నేరుగా పంట రుణాలు



పొంది తిరిగి పంట చేతికి వచ్చిన తర్వాత బ్యాంకుకు అప్పు చెల్లించే విధానం కోసం ప్రభుత్వం ఎంతో సంకల్పంతో ప్రవేశపెట్టిన కిసాన్ క్రెడిట్ కార్డులు రైతులకు ఇప్పటికీ కూడా తెలవకపోవడం విడ్డూరకరంగా ఉంది, బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా రైతులకు స్వల్పకాలిక ఉత్పత్తులు వ్యవసాయ పనిముట్లు వ్యవసాయ పెట్టుబడులు తో పాటు అవసరమైన సరైన సమయంలో పొందడానికి ఈ కార్డు ఎంతో దోహదపడుతుంది , పంపిణీ కిసాన్ క్రెడిట్ ద్వారా సరళీకృత రుణాల పంపిణీ, డబ్బుల గురించి రైతులు ఇబ్బంది పడకుండా తమ తమ అవసరాలు తీర్చుకునేందుకు కోసం ప్రతి పంట రుణం కోసం దరఖాస్తు చెయ్యకుండా రుణం పొందే అవకాశం తో పాటు విత్తనాలు ఎరువులు క్రిమిసంహారక మందులు కొనుగోలు చేయడానికి ఎంతో దోహదపడుతుంది మూడు సంవత్సరాల పాటు ఈ కార్డు ద్వారా రైతులు రుణ సదుపాయని పొందవచ్చు కిసాన్ క్రెడిట్ కార్డు ప్రవేశపెట్టి 30 సంవత్సరాల కాలం గడుస్తున్నా కూడా దేశంలోని వివిధ రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఏ ఒక్క రైతుకు కూడా రుణం అందడం లేదని కార్డులు కూడా ఏ విధంగా పొందే సంగతి రైతులకు తెలవకపోవడం సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకు అధికారులు ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యం వల్ల కిసాన్ క్రెడిట్ కార్డు ప్రయోజనాన్ని రైతులకు పొందలేకపోతున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ఇప్పటికైనా కిసాన్ క్రెడిట్ కార్డు తక్షణమే ప్రతి రైతుకు అందజేయాలని ప్రభుత్వం ఈ విషయంలో గట్టి చర్య తీసుకోవాలని ప్రభుత్వాల అసమర్థత వలనే



కిసాన్ క్రెడిట్ కార్డు రైతులకు దరిచేరకుండా పోతుందని పలువురు అంటున్నారు, వెంటనే కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు మూడు లక్షల రూపాయల పంట రుణాలను ఇవ్వాలని రైతుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న పథకాలు రైతులకు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని పలువురు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు,

# సినిమా రంగంలో పెద్దకొత్తపల్లి వాసికి అరుదైన అవకాశం!!

### నటుడుగా యాపట్ల గ్రామవాసి గణేష్ తిప్పరాజు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): చిన్నతనం నుంచి సినిమాల వైపు అడుగులు వేస్తూ అంచలంచెలుగా సినిమా రంగంలో నటుడుగా పేరు తెచ్చుకున్న గణేష్ తిప్పరాజు అనే నటుడు నాగర్ కర్నూలు జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం యాపట్ల గ్రామానికి చెందిన వ్యక్తిగా జిల్లా ప్రాంత ప్రజలకు పేరు ప్రతిష్టలు





తీసుకురావడం ఎంతో గర్వకారణమని మండల ప్రజలు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, చదువులు పూర్తి చేసుకున్న తర్వాత 2015 సంవత్సరంలో సినిమా రంగంలో అరం గెట్రం చేస్తూ ఇప్పటివరకు వెబ్ సిరీస్ లో నటుడిగా ఎంతో పేరు ప్రతిష్టలు పొందడం సినిమా రంగం ఆయనను అభినందిస్తుంది, "పేక మేడలు"సినిమాలో నటించిన గణేష్ తిప్పరాజు నాటక రంగంలో ఎన్నో నాటకాలు చేస్తూ సినిమా రంగంలో కూడా ప్రవేశించడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాడు, వెబ్ సిరీస్ లో "కొత్త పోరడు"అనే సిరీస్లో మరియు "న్యూసెన్స్ " వెబ్ సిరీస్లో మెయిన్ విలన్ గా నటించడం జరిగింది, అదేవిధంగా"పరువు"అనే వెబ్ సిరీస్ లో మెగాస్టార్ చిరంజీవి సోదరుడు నాగబాబు పక్కనే ఉండే ఒక ముఖ్యమైన పూర్తిస్థాయి పాత్రలు కూడా ఆయన చేశారు, తాను నాటకాలు చేస్తున్న సమయంలో అతని నటన చూసి సినిమా ఛాన్స్ కూడా వచ్చాయి హీరో ఆది సాయికుమార్ నటించిన"బ్లాక్"అనే సినిమాలో ముఖ్యమైన పాత్ర పోషించి మంచి నటుడుగా గణేష్ తిప్పరాజు పేరు పొందడం విశేషం, అంతేకాక "అలిపిరికి అల్లంత దూరాన"అనే సినిమాలో కూడా ఆయన నటించారు, ప్రస్తుతం "పేక మేడలు"అనే సినిమాలో షేర్ శివ అనే క్యారెక్టర్ తో గణేష్ తిప్పరాదు పాత్ర పోషించి అద్భుతంగా నటించి ప్రజల నుంచి ప్రశంశలు పొందడం గర్వకారణంగా ఉందని మండల ప్రజలు అంటున్నారు, అంతేకాక ఇంకా మూడు సినిమాల్లో మెయిన్ క్యారెక్టర్ గా త్వరలో సినిమా రంగంలోకి ప్రవేశిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా గౌతమ్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర నెట్వర్క్ ఇన్చార్జి కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో



పేర్కొన్నారు, కొత్త మీద నల్లమల అటవీ ప్రాంతంలోని పెద్దకొత్తపల్లి మండలం యాపట్ల గ్రామానికి చెందిన గణేష్ తిప్పరాజు రాబోయే రోజుల్లో సినిమా రంగంలో ఒక విశిష్ట గల నటుడుగా రాణించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు,

# ఈనెల 22న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ !!

### మంత్రులు ప్రజాప్రతినిధులు రాక!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈనెల 22న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ గౌడ సంక్షేమ సంఘం నాయకులు పెద్దకొత్తపల్లి మండల పరిషత్ అధ్యక్షులు సూర్య ప్రతాప్ గౌడ్ తెలిపారు,నాగర్ కర్నూల్ లో మార్కెట్ యార్డు పక్కల ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు, కాలం కత్తి పడితే సమరం కూడా సంకోచిస్తుంది సామాన్యుడీఆవేశం కట్టలు తెంచుకుంటే బడే బాయిని కూడా భస్మం చేస్తుందని

#### చరిత్రకు వీరులంటే భయం

తెలంగాణ చత్రపతి శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు,అతి సాధారణమైన గౌడ కులంలో జన్మించి ఒక సామాన్య వ్యక్తి గోల్కొండ ను పరిపాలిస్తున్న మొగుల్ చక్రవర్తులను ఓడించి గోల్కొండ కోటపై బడుగు వర్గాల జెండాను ఎగరవేసిన సహాసుడు సర్దార్ సర్వాయి పాపన్న,సర్వాయి కోటను మొదలుకొని 20 కోటలను తన ఆధీనంలకు తెచ్చుకున్నాడని బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్వేచ్ఛను ,ధైర్యాన్ని ఇచ్చి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి అండగా నిలిచాడని ఆయనఅన్నారు, భూస్వాములను ,దొరలను జాగిర్దారులను ,మొగులాయిలను ముప్పు తిప్పలు పెట్టిన పోరాట ధీరుడు, చారిత్రక పురుషుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ పేదల గుండెలలో నిలిచిన మహోనీయుడు పెత్తందారుల ఆగడాలను అరికట్టి బహుజన కులాలను ఒకటి చేసి వారి కోసం ఎన్నో త్యాగాలను చేశాడని,గెరిల్లా సైన్యం తయారు చేసి భూస్వాముల కోటలు బద్దలు కొట్టిన వీరుడు అణిచివేయబడ్డ అమాయకులను విడిపించి , సంపన్నుల సంపదనంతా కొల్లగొట్టి ఆ సంపదనంతా పేదలకు పంచి పెడుతూ బానిసత్వంలో మగ్గుతున్న వేల మంది పీడితులను విడిపించిన వీరుడు ప్రాంతము కులము ప్రాంత ఆధిపత్యము ప్రభావము మన చరిత్ర మీద బలంగా ఉందని ఆయన అన్నారు,



సర్దార్ సర్వాయిపాపన్న

ప్రజల నాలకల మీద మాత్రం వీరుడి గా కొనియాడుతున్నారని కోటలపై ఎగరవేసిన జెండాలను అడగండి ఆయన చరిత్ర తెలుపుతుందని అన్నారు, నాగర్ కర్నూల్ జిల్లాలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు జిల్లాలోని అన్ని తాలూకల మండలాల గ్రామాల గౌడ సోదరులు ముఖ్య నాయకులు ప్రజలు గౌరవ పెద్దలు అన్ని కుల సంఘాలకు తాజా మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు అందరు రావలసిందిగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కోరారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, ప్రజా గాయకుడు కవి గోరటి వెంకన్న, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మండలి చైర్మన్ స్వామి గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడు, తదితరులు హాజరవుతున్నారని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు,

# సంత్ రామారావు మహారాజ్ చరిత్ర

మెదక్ జిల్లా(గౌతమ్ న్యూస్): నర్సాపూర్ రిపోర్టర్ మాలోత్ బాలు నాయక్ సంత్ రామారావు మహారాజ్ (21 జూలై 1935 - 31 అక్టోబర్ 2020) మహారాష్ట్ర లోని వాసీం జిల్లా మనోరా తాలూకాలోని పౌరహాదేవి తీర్థ క్షేత్ర పీఠాధిపతి.సంత్ సేవాలాల్, జగదాంబ దేవి భక్తుడు.బంజారా సమాజపు ఆధ్యాత్మిక ధర్మ గురువు

జననం :-21 జూలై , 1935 గురు పూర్ణిమా, శుక్రవారం పౌరహాదేవి,తాలుకాబీ మనోరా జిల్లాబీవాసీం మహారాష్ట్ర

మరణం :-31 అక్టోబర్ 2020 కోజాగిరి పూర్ణిమ, శుక్రవారం లీలావతి ఆసుపత్రి ముంబై లీలావతి ఆసుపత్రి ముంబై , మహారాష్ట్ర భారతదేశంలి

వృత్తి:- బంజారా సామాజిక సంస్కర్త

సుపరిచితుడు సుపరిచితురాల:- ఆధ్యాత్మిక ధర్మ గురువు స్పిరిచ్యువల్ లీడర్ ఆఫ్ బంజారా కమిటీ సంత్,రాజయోగి , బాల బ్రహ్మచారి సంత్ సేవాలాల్ మహారాజ్,జగదాంబ దేవి భక్తుడు,పౌరహాదేవి బంజారా కాశీ పీఠాధిపతి

తల్లిదండ్రులు :- పరశురామ్ (తండ్రి) పూతళాయాడి (తల్లి)

## బాల్య జీవితం

బాల బ్రహ్మచారి తపస్వీ రామారావు మహారాజ్ గురు పూర్ణిమ రోజున మహారాష్ట్ర లోని వాసీం జిల్లా మనోరా తాలుకాలోని పావన భూమి పౌరహాదేవి అనే పుణ్య క్షేత్రంలో 21 జూలై 1935 శుక్రవారం రోజు న జన్మించారు. మహారాజ్ తండ్రి పేరు పరశురామ్ మహారాజ్ తల్లి పేరు పూతళా యాడి రాథోడ్ గోత్రం లోని రామావత్ ఉప గోత్రానికి చెందిన సంత్ సేవాలాల్ మహారాజ్ వంశంలోని ఏడో తరానికి చెందినవాడు.పన్నెండేళ్ల వయసులో,సంత్ రామరావు మహారాజ్ తన పాఠశాల విద్యను విడిచిపెట్టి భక్తి మార్గాన్ని అనుసరించాడు. అప్పటి నుండి జీవితాంతం వరకు అతను ఆహారం మానేశాడు.వారి ఆహారం పండ్లు, ఆవు పాలు మాత్రమే. మహారాజ్ పెళ్ళి చేసుకోకుండా తన సమాజం కోసం బ్రహ్మచారిగా ఉండిపోయాడు.1948 లో అతను పద్నాలుగు సంవత్సరాల వయస్సు ఉన్నపుడు మహారాష్ట్రలోని వివిద ప్రాంతాలలోని యాభై రెండు తాండలకు చెందిన నాయక్, కారోబారి, సమాజ ప్రముఖులు అందరు కలసి బంజారా సంప్రదాయం ప్రకారం అతనిని సంత్ సేవాలాల్ మహారాజ్ సింహాసనం మీద కూర్చో బెట్టి శుభ ముహూర్తంలో తేది 25 జూన్ 1948న పట్టాభిషేకము చేశారు. అప్పుడు మహారాజ్ బంజారా సాంప్రదాయం ప్రకారం మహంత్ బిరుదును అందుకోని పుణ్యక్షేత్రమైన బంజారాల కాశీ పౌరహా దేవికి మఠాధిపతి గా ఏకగ్రీవంగా నియమించబడ్డాడు. సంత్ శ్రీ రామరావు మహారాజ్ పన్నెండేళ్లు మౌనంగా ఉన్నా తర్వాత ఇరువై నాల్గు ఏళ్ళ వయస్సులో దేశ పర్యటన ప్రారంభించారు. ఆ సమయంలో అతను భక్తులకు వివిధ మార్గాల్లో బోధించాడు దీక్ష చేశాడు.సంత్ సేవాలాల్ మహారాజ్ మాతా జగదాంబ దేవిని పూజిస్తున్నప్పుడు,నా పౌరహా దేవి మందిరంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు జగదాంబ దేవికి అద్భుతమైన ఆలయాన్ని నిర్మిస్తానని కలలు కన్నాడు. చిన్ననాటి కథ ఏమిటంటే, సంత్ శ్రీ రామరావు మహారాజ్ తండ్రి పరశురామ్ మహారాజ్ ఒక ఆచారం పూనుకున్నాడు. బంజారాల అరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ తల్లి జగదాంబ ఆలయానికి బంగారు కిరీటం ఉండాలని అతను కలలు కన్నాడు అతను జీవితంలో ఒక కథ ఎప్పుడూ చెప్పేవాడని పెద్దలు అంటుంటారు. పరశురామ మహారాజ్ భక్తుల నుండి వచ్చిన ధనాన్ని అగ్నిలో సమర్పించేవారు. చాలా మంది భక్తులు బాబా, మీరు ఇలా ఎందుకు చేసారు ? అని ప్రశ్నించే వారు అప్పుడు పరశురామ మహారాజ్ "నేను ఈ డబ్బును బ్యాంకు లో జమ చేస్తున్నాను. ఆ తర్వాత ఆ మహానుభావుడు రాగానే మాతృమూర్తి జగదాంబ,సంత్ సేవాలాల్ మహారాజ్‌ల గుడిలో బంగారు కిరీటం ప్రతిష్ఠించ బడుతుందని, నా సమాజం మొత్తం చూస్తుంది అని అనేవారు. అద్భుతమైన, దైవిక ఆలయం.అటువంటి శాశ్వతమైన ఆరాధన ! భగవంతుని పై ఉన్న భక్తి కారణంగా అతనికి ఒక కొడుకు పుట్టాడు. ఈ దైవభక్తి వల్లే మహారాజ్ జన్మించాడని చెబుతారు

## సామాజిక సంస్కర్త

సంత్ రామరావ్ మహారాజ్ ఇరువై నాల్లు ఏళ్ల వయస్సులో భారతదేశం లోని అన్ని బంజారా తాండాలో వాడల్లో పర్యటించారు.బంజారా సమాజం యొక్క అనేక తాండావాడ-ఆవాసాలలో బంజారా ప్రజలు పేదరికం లో బతుకుతున్నా రని,మన సమాజ ప్రజలు పేదవారు, బలహీనులు మన సమాజాన్ని మనం ఉద్ధరించుకోవాలి దేవుడు మన సమాజాన్ని ఆశీర్వదిస్తాడు.దాని గురించి ఏదైనా ప్రయత్నం చేయాలనే గొప్ప ఆలోచనతో కంకణం కట్టుకున్నారు. సమాజంలో అజ్ఞానాన్ని పోగొట్టగలమా? సమాజంలో మూఢనమ్మకాలను తొలగించగలమా? ఇలా ఎన్నో ప్రశ్నలు మొదలయ్యాయి.సమాజాన్ని కొత్త పురోగమనం వైపు నడిపించగలమన్న భావనతో ఆయన పనిచేశారు. సమాజంలోని నిరక్షరాస్యతను వీడి అక్షరాస్యత ను సద్వినియోగం చేసుకొని మిషనరీలు, మతమార్పిడి సమ్మేళనాల నుండి సమాజాన్ని రక్షించడానికి సంత్ రామారావు మహారాజ్ అవిశ్రాంతంగా కృషి చేశారు. రామరావు మహరాజ్ తాండ తాండకు వెళ్లి గోర్ బంజారా ప్రజలను చైతన్యం చేశారు.సంత్ సేవాలాల్ మహారాజ్ మాతా జగదాంబ దేవి ఆశీర్వాదంతో భారతదేశం మొత్తం పర్యటించడం ద్వారా అతను తన సమాజాన్ని కొత్త దిశకు తీసుకెళ్లి గొప్ప కీర్తిని చాటారు.రామరావ్ మహారాజ్ సామాజిక రాజకీయ వర్గాలను సమాన దృష్టితో చుశారు. దేశంలోని పెద్ద రాజకీయ,సామాజిక వ్యక్తులతో ఆయకున్న సంబంధం చాలా ముఖ్యమైనది.సాధు సంప్రదాయం ఉన్న వ్యక్తి కావడంతో పలువురు ప్రముఖులు ఆయనను దర్శించుకునేవారు.మహారాజ్ మొత్తం సమాజంలోని అట్టడుగు మూలాలకు వెళ్లి తన సనాతన హైందవ మతాన్ని వ్యాప్తి చేశాడు. ఆయన భక్తి ధర్మాన్ని మన హిందూ ధర్మంగా సమర్థించారు. మంచి పనులు చేయండి, తద్వారా చెడు ఆలోచనలు తొలగిపోతాయి మనం ఎప్పుడు మంచి ఆలోచనలతో జీవించాలి. మనం జీవితంలో పురోగ మించాలంటే ఈ లోకాలలో జీవించి మంచి పనులు మాత్రమే చేయగలం మన అడుగుడుగునా జగదాంబ దేవి యొక్క అనుగ్రహం, అనుభూతిని పొందాలి. ప్రతి తాండలో సంత్ సేవాలాల్ మాహారాజ్,జగదాంబదేవి గుడి కట్టాలని ఆ మహానియుని జయంతిని పురస్కరించుకొని,భజన కీర్తన కార్యక్రమాలు,పారాయణ భాగవత్ కథ వంటి అనేక మార్గాలపై సమాజంలో అవగాహన కల్పించాలి.మొత్తంమీద రామరావు మహారాజ్ ఆధ్యాత్మిక భక్తి ధార్మిక కృషి, సామాజిక సేవ చాలా ముఖ్యమైనవిగా మారాయి.మహారాజ్ యాభై ఏళ్లలో లక్షల మందిని వ్యసనాల నుండి విముక్తి చేసాడు. ప్రతి తాండలో తిరుగుతూ బంజారా సమాజంలో అవగాహన కల్పించారు.సమాజాన్ని మూఢనమ్మకాల నుండి దూరం చేశాడు చెడువ్యసనాల వలన అనేక కుటుంబాలు నాశనం అయినాయని సమాజాన్ని హితోపదేశం చేశారు.దాని వలన పేదరికమే ప్రత్యామ్నాయం అని అన్నారు. అతను నిరంతరం ఒక బలమైన సమాజాన్ని సృష్టించడానికి ప్రయత్నించాడు చెడు వ్యసనాలతో మనిషి బానిస కాకూడదు ప్రతి ఒక్కరు సమాజంలో సమానంగా కష్టపడి వ్యవసాయం చేస్తూ మన సంస్కృతిని పెంపొందించాలి.లక్షలాది మంది యువకుల జీవితాలు విద్యతో ప్రభావితమయ్యాయి మహారాజ్ విద్యను తప్పక చదవాలని పట్టుబట్టారు.గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించేవారు

## సామాజిక సేవా

సంత్ రామరావ్ మహారాజ్ సామాజిక వర్గాలకను, రాజకీయ వర్గాలను సమాన దృష్టితో చూశారు. ఈ లోకంలో పెద్ద రాజకీయ, సామాజిక వ్యక్తులతో ఆయనకున్న సంబంధం చాలా ముఖ్య మైనది. సాధు సంప్రదాయం ఉన్న వ్యక్తి కావడంతో పలువురు ప్రముఖులు ఆయనను దర్శించుకునేవారు. మహారాజ్ మొత్తం సమాజంలోని అట్టడుగు మూలాలకు వెళ్లి తన సనాతన హైందవ మతాన్ని వ్యాప్తి చేశాడు. ఆయన భక్తి ధర్మాన్ని మన హిందూ ధర్మంగా సమర్థించారు. మంచి పనులు చేయండి, చెడు పనులు చేయకండి మంచి పనులు ద్వారా చెడు ఆలోచనలు తొలగిపోతాయి. మనం ఎప్పుడూ మంచి ఆలోచనలతో పాజిటివ్ థింకింగ్ జీవించాలి. మనం మన జీవితంలో పురోగమించాలంటే ఈ లోకంలో జీవించి మంచి పనులు మాత్రమే చేయాలి.మనం అడుగడుగునా జగత్ జననీ జగదాంబ దేవి యొక్క అనుగ్రహం అనుభూతిని పొందాలి. ప్రతి తాండలో సేవాలాల్ మహారాజ్, జగదాంబదేవి దేవాలయం కట్టాలి, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని, భజన కీర్తన కార్యక్రమాలు,భగవత్ కథ పారాయణం వంటి అనేక మార్గాలపై సమాజంలో అవగాహన కల్పించాలి. మొత్తంమీద గోర్ బంజారా సమాజంలో సంత్ రామరావ్ మహారాజ్ ఆధ్యాత్మిక , ధార్మిక కృషి, సామాజిక సేవ చాలా ముఖ్యమైనవిగా మారాయి. మహరాజ్ యాబై ఏళ్లలో లక్షల మందిని వ్యసనాల నుండి విముక్తి చేసాడు. గ్రామ గ్రామాన తిరుగుతూ సమాజంలో అవగాహన కల్పించారు. సమాజాన్ని చైతన్యం చేశారు.బంజారా సమాజాన్ని మూఢనమ్మకాలతో దూరం చేశారు. మద్యపానం సేవించడం వలన అనేక కుటుంబాలు వ్యసనాలకు బానిసలై అనేక కుటుంబాలు నాశనం అయినాయి అని సమాజాన్ని హితోపదేశం చేశారు. అతను నిరంతరం ఒక బలమైన సమాజాన్ని సృష్టించడానికి ప్రయత్నించాడు ఎందుకంటే సమాజం సమానంగా కష్టపడి, వ్యవసాయ, సంస్కృతిని పెంపొందించింది. లక్షలాది మంది యువకుల జీవితాలు విద్యతో ప్రభావితమయ్యాయి, మహారాజ్ విద్యను తప్పక చదవాలని పట్టుబట్టారు. గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.

## పురస్కారాలు

సంత్ రామారావు మహారాజ్ సమాజం కోసం ఆయన చేసిన గొప్ప కృషికి గుర్తింపుగా కర్నాటక రాష్ట్రంలోని గుల్బర్గా విశ్వవిద్యాలయం అతనికి డి.లిట్ ప్రధానం చేసింది. సన్మానాలతో పాటు పట్టా ప్రధానం చేశారు. ఆయనకు భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సన్మానించి ఆయనను సత్కరించారు. మహారాష్ట్ర లోని ఎవత్మాల్ మాజీ పార్లమెంటు సభ్యులు హారిభావు రాథోడ్ సంత్ రామారావు మహారాజ్ బంజారా సమాజానికి చేసిన కృ?షికి పద్మ భూషణ్ పురస్కారం ఇవ్వాలని డిమాండ్ చేశారు




విశ్వ బంజారా ధర్మగురు మహాన్ తపస్వి , డాక్టరేట్ శ్రీ రామారావ్ మహారాజ్

## మరణం

సంత్ రామారావు మహారాజ్ (86) గత కొంత కాలంగా శ్వాస సమస్యతో బాధపడుతు ముంబై లోని లీలావతి ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. నెలన్నర రోజులు గడిచినా ఆరోగ్యం మాత్రం కుదుటపడలేదు.ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో నే తేది:31 అక్టోబరు 2020 న కోజాగిరి పూర్ణిమ రోజు శుక్రవారము న రాత్రి పదకొండు గంటలకు తుదిశ్వాస విడిచారు.అయన భౌతికకాయాన్ని భక్తుల సందర్శన నిమిత్తం ఆదివారం రోజంతా ఉంచి సోమవారం రోజున పౌరహాదేవి తీర్థస్థలంలో ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా అధికారులు సహాయక చర్యలలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం అతి భారీ వర్షాలు ముగిసే వరకు నిర్వహించబడదని, ప్రజలు దీన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులను మరియు వరుద ఉదృతిని పరిశీలించిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ములుగు మండలం లోని జాకారం గట్టమ్మ దేవాలయం మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మరియు అక్కడి వరుద ఉదృతిని పరిశీలించిన మంత్రి డాక్టర్ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 3 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాతీయ రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలకు రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ములుగు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని ముఖ్యంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి ఎవ్వరూ కూడా చాపల



వేటకు వెళ్లవద్దని జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది లోతట్టు ప్రాంతాల లో ఉన్న ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించి విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి వర్యులు సీతక్క సూచించారు.

# 2ఇంక్లైన్ లో కమ్యూనిటీ హాల్ మరియు మంచినీటి వాటర్ బోర్లు మంజూరు చేయండి

### ఎమ్మెల్యే కూనంనేని కి వినతి పత్రాన్ని అందజేసిన మాజీ ప్రజా ప్రతినిధులు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి తన క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం అందజేయడం జరిగింది.దీనికి సానుకూలంగా స్పందించిన కూనంనేని మాట్లాడుతూ నేను ఎప్పుడైనా ఏ ఎన్నికలో పోటీ చేసిన నాకు 2ఇంక్లైన్ నుంచి భారీ మెజారిటీ ఇచ్చిన 2ఇంక్లైన్ ప్రజలకు హృదయ పూర్వకధన్యదములు, తెలియజేశారు,అదేవిధంగా సిపిఐ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సిపిఐ సీనియర్ నాయకులను వారి యొక్క ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు .2ఇంక్లైన్ లో కమ్యూనిటీ హాల్ తోపాటు మంచినీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అదేవిధంగా 2ఇంక్లైన్ పంచాయతీలో రోడ్లు మరియు కాలువలను కూడా నిర్మిస్తామని కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, 2ఇంక్లైన్ పంచాయితీ మాజీ సర్పంచ్ గుగులోత్ నగేష్, మాజీ ఉపసర్పంచ్ సింగిరాల రమేష్, సిపిఐ శాఖ కార్యదర్శి మహమ్మద్ అంకుష్ ,సిపిఐ సీనియర్ నాయకులు తూముల శ్రీనివాస్, గద్దం మురళి,పైత జంపన్న(సన్నీ) తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెలుగుదేశం పగ్గాలు ఎవరికి!!

### తెలంగాణలోఉనికి కోల్పోయిన టిడిపి!!
### పూర్వవైభవం కోసం చంద్రబాబు కుస్తీ!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలుగుదేశం పార్టీ రోజురోజుకు ఉనికి కోల్పోయింది, ఒకప్పుడు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆ తర్వాత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో పట్టు నిలుపుకున్నది రాను రాను రాష్ట్ర విభజన జరిగినా నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అప్పట్లో 15 స్థానాలను గెలుపొంది ఒక్క పార్లమెంటు స్థానం మల్కాజ్గిరి నియోజకవర్గం నుంచి టిడిపి విజయం సాధించి ఆ తర్వాత జరిగిన 2018 ఎన్నికల్లో 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకుని తెలుగుదేశం పార్టీ కేవలం రెండు స్థానాలకు పరిమితమైంది, అప్పటినుంచి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా 2015 లో ఎల్ రమణ ను తెలంగాణ పార్టీ అధ్యక్షులుగా నియమించగా 2021 జులై వరకు ఆయన పని చేశారు, ఆ తర్వాత 2021 జూలై 19 నుంచి తెలుగుదేశం పార్టీ మాజీ షాద్ నగర్ ఎమ్మెల్యే బక్కని నరసింహులు నియమిస్తూ చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు ఆ తర్వాత 2022 నవంబర్ లోబీసీ ముదిరాజ్ కులానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ను తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షులుగా చంద్రబాబు నియమించారు, అప్పటినుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ తెలంగాణ పార్టీ అధ్యక్ష పదవితో పాటు తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలు నియోజకవర్గ ఇన్చార్జీలు మండల స్థాయి గ్రామస్థాయిలలో తెలుగుదేశం పార్టీకి కమిటీలు లేకపోవడం నాయకత్వం కొరబడడంతో ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీని





నమ్ముకుని ఇతర పార్టీలో చేరకుండా పచ్చ జెండా కింద పని చేస్తున్న కార్యకర్తలు నాయకులు పార్టీ అధిష్టానం కోసం కమిటీల నియామక



కోసం ఎదురుచూస్తున్నారు, తెలంగాణలోని తెలుగుదేశం పార్టీ క్యాడర్ మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు ,పార్లమెంటు సభ్యులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో పదవులు అనుభవించిన అనేకమంది నాయకులు తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పి ఇతర పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు దీనితో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ఖాళీ అయిందని చెప్పవచ్చు గత సంవత్సరం 2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించడం ఆ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం పట్ల తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయటం పార్టీ పరువు ప్రతిష్ట కాపాడడానికి కంకణం కట్టుకొని కార్యకర్తలు ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్రం వైపు ఎప్పుడు చూస్తాడని ఎదురుచూస్తున్నారు, ఈ విషయంపై తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్తిగా కనుమరుగై పోయినప్పటికీ పూర్వవైభం తీసుకురావడానికి చంద్రబాబు నాయుడుతో పాటు కార్యకర్తలు కూడా కంకణం కట్టుకున్నట్టు తెలుస్తుంది, సాధ్యమైనంత త్వరలో చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే




దిశగా ముందుకు సాగుతారని నమ్మకాన్ని ఆ పార్టీలో మిగిలిపోయిన చివరి దశలో ఉన్న కొంతమంది నాయకులు కార్యకర్తలు అంటున్నారు, మొత్తం మీద వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో పట్టు నిలుపుకుంటున్న కోల్పోతుందా అనే అనుమానాలు ఉన్నాయి పక్క రాష్ట్రంలో అధికారంలో ఉన్నంత మాత్రాన ఈ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష టిఆర్ఎస్ బిజెపి పార్టీలను ఢీ కొట్టి తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బలోపేతం కావడం అసాధ్యమని సంకేతాలు వినిపిస్తున్నాయి, ఏమి జరుగుతుందో వేచి చూడాలి,

# 48 సంవత్సరాల తర్వాత తాతలు విద్యార్థులకు మారిన వేళ

### 1967-77 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా స్థానిక జడ్పీహెచ్ఎస్ కంకర్ బోర్డు పాఠశాల నందు1976-1977 విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సాయి కన్వెన్షన్ హాల్ నందు జరిగింది. మనవళ్ళతో మనవరాలతో సంతోషంగా గడిపే సమయంలో 48 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత వారి గురువులు మరియు తోటి మిత్రులతో కలవడం అత్యంత ఆనందయమ క్షణాలను ఆస్వాదించారు. ఈ సమయంలో అందరం



కలిసి మిత్రుల పలకరింపులతో మాట్లాడేటప్పుడు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఈ జన్మలో పూర్వ మిత్రులందరిని కలవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నాయిని వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా ముందుగా గురువుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం స్వర్గస్తులైన వారి మిత్రులకు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆ సమయంలో తమకు విద్యానందించిన గురువులకు గురుపూర్ణిమ సందర్భంగా వారిని సత్కరించి వారి ఆశీర్వాదములు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ సతిసమేతంగా పాల్గొనగా విద్యార్థుల బృందం వారిని టపాసులు కాల్చి ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే దంపతులకు వస్త్రాలు బహుకరించారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా గురువులకు కూడా నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వారికి విద్యనందించిన గురువులు డి.సత్యనారాయణ, దర్గయ్య, రమేశ్చందర్ రెడ్డి, సత్యనారాయణతో పూర్వ విద్యార్థులు గుడ్ల రవి రాజు గౌడ్, రామారావు కిష్టయ్య, ఆర్.వెంకటరమణ, వి.వెంకటరమణ, శ్రీరంగం వెంకటేశ్వర్లు, ఓంజి రవి, రంగా నరసింహారావు, రమాదేవి, అమీర్ రషీద్, అను రాధా, ఉప్పల అమృతయ్య, వెంకట్ రెడ్డి, విజయలక్ష్మి మరియు పదవతరగతి మిత్రులు పాల్గొన్నారు.

# వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం అందాలి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



భద్రాద్రి కొత్తగూడెం(గౌతమ్ న్యూస్): ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. మండలంలో వరద తాకిడి వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహాయక చర్యలుచేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అనంతరం దమ్మపేట మండలం కొత్తూరు గ్రామం లో గల గిరిజన మహిళా డిగ్రీ కళాశాల లో ఇరిగేషన్, రెవెన్యూ,పంచాయతీ, విద్యుత్, వైద్యం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఐటీడీఏ మరియు పోలీస్ అధికారుల తో వరద వల్ల జరిగిన పంట నష్టం మరియు తర్వాత తీసుకో వలసినచర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందు గా నీటి పారుదల శాఖ అధికారులను గండి పడటానికి గల కారణాలను వారు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఈ ఈ ని ప్రాజెక్టుని ఎప్పుడూ తనిఖీ చేశారు అని ప్రశ్నించగా జూన్ నెలలో చేశామని సమాధానం ఇచ్చారు. జులైలో ఎందుకు నిర్వహించలేదని ఆగ్రహించారు. వరదను ముందుగా అంచనా వేసి గేట్లను తెరిచి ఉంటే నష్టం వాటిల్లేదు కాదని తెలిపారు.ప్రాజెక్టు గండి పడటానికి గల కారణాలనుసమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలనికలెక్టర్ ను కోరారు. రెవెన్యూ అధికారులను వరదలు అనంతరం తీసుకున్న చర్యలు పై వివరణ అడగగా ఆర్డిఓ కొత్తగూడెం మాట్లాడుతూ వరద గురి అయిన గుమ్మడవల్లి, కొత్తూరు, ఆనంతారం గ్రామాలలోని 70 కుటుంబాలకు చెందిన 250 మందికి పునరావాసం కల్పించామని తెలిపారు. కుటుంబానికి పది కేజీల బియ్యం, కందిపప్పు మంచి నూనె ప్యాకెట్, కూరగాయలు ఈరోజు సాయంత్రం లోపల అందజేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారితో మండలంలోని అన్ని గ్రామాలలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఫాగింగ్ మరియు శానిటేషన్, సురక్షిత మంచినీరు అందించాలని. వరదల అనంతరం అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ వారితో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సరఫరా పునరుద్ధించాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ వరదల అనంతరం గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారిన పడతారని, ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు, అంగన్వాడి ఆశాలతో ఇంటింటికి సర్వే చేయించి ప్రజల ఆరోగ్యాలు తెలుసుకోవాలని ప్రజల ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వ వైద్యుల దేనని, అదనంగా సిబ్బంది,వాహనం అవసరమైతే జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదన పంపాలని ప్రజల ఆరోగ్యం పట్ల ఎటువంటిది నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. వైద్య మరియు పంచాయతీ శాఖ సమన్వయంతో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ మరియు. రోడ్లు భవనాల ఇంజనీర్లతో మాట్లాడుతూ వరద వల్ల తెగిపోయిన రోడ్లు, ఓవర్ బ్రిడ్జిలు వద్ద జరిగిన డ్యామేజీ కి ముందుగా గ్రావెల్ పోసి ప్రజారావాణా కి ఇబ్బంది కలగకుండ చూడాలన్నారు. వర్షాలు తగ్గాక శాశ్వత ప్రాతిపదికన రోడ్డు రిపేరు చేయొచ్చు అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో శిథిలావస్థ లో వున్న భవనాలు గుర్తించి వెంటనే అట్టి భవనాలను కూల్చివేయాలన్నారు. ప్రత్యామ్నాయంగా వాటి స్థానంలో తాత్కాలికంగా షెడ్లు లేదా వేరే భవనంలోనికి పాఠశాలలు మార్చాలని విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు. వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో మంత్రి మాట్లాడుతూ వరద వల్ల అశ్వరావుపేట మండలంలోని వరి పొలాలు ఎంత మేరకు నష్టపోయాయో సర్వే సిద్ధం చేయాలన్నారు, పత్తి పొలాలకు, ఆయిల్ ఫామ్ తోటలలో ఎంతవరకు ఎంత మేరకు ఇసుక మేటలు పేరుకు పోయాయో తనిఖీ చేయాలన్నారు. నష్టపోయిన రైతులు తదుపరి ఏ పంట వేయాలి అనుకున్నారో తెలుసుకుని వారికి తగిన విత్తనాలు అందజేయాలన్నారు. నష్టపోయిన రైతులు అందరికీ సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పూర్తి నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ కి సమర్పిస్తే అట్టి నివేదికలను ప్రభుత్వానికి పంపి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతు కి ప్రభుత్వ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. అశ్వారావు పేట పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ వారందరూ ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని జిల్లా కలెక్టర్, మరియు ఎస్పీ గారికి తెలియజేయాలని,విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, వర్షాకాలం పూర్తి అయ్యేవరకు జిల్లా యంత్రాంగం అందరూ తమ తమ కార్య స్థానంలో ఉండి చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పెదవాగు ఘటన చాలా బాధాకరమని దీనివల్ల చాలా ఆస్తి నష్టం తో పాటు గ్రామాల్లో పేదలు చాలా ఇబ్బందికర పరిస్థితులను తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా చూడగలిగామని,ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులు అందరిని ప్రభుత్వం అన్ని విధాలుగామంత్రి తెలిపారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ఘాతుకంతో మృతి చెందిన వేణు మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. పెద్దవాగు ఉమ్మడి రాష్ట్రానికి చెందినది కాబట్టి రెండు రాష్ట్రాలు నిధులు ఇవ్వాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి రాబోయే సీజన్లో ఇప్పుడు ఉన్న వరద కు తగ్గట్టుగా పటిష్టమైన డిజైన్ తో శాశ్వత ప్రతిపాదిక పైన ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని మూడు గేట్లు అదనంగా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సెలవులపై వెళ్లరాదని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్పీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వ రాజకీయాల వల్ల దేశ ప్రజలకు బీజేపీ ఏ సంకేతాలు ఇస్తుంది

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య.

సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా, మున్సిపాలిటీ ఏటిగడ్డ తండా శాఖ సమావేశం



వాంకుడోత్ రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ పాల్గొన్నారు. మానుకోట జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్ధనాలు అమలుచేయకపోగా ప్రవేటికరణ పేరుతో ప్రభుత్వ రంగా సంస్థలను చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. పేద ప్రజలు వాడే నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదలను ఇబ్బంది పెడుతున్నారని వారు అన్నారు. విద్య, వైద్యం, ఖర్చులు విపరీతంగా పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ మాట్లాడుతూ బీజేపీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. బిజెపి మతతత్వ రాజకీయాలు మానుకోవాలని మణిపూర్ లో జరిగిన మతాల మధ్య అల్లర్లలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. మతతత్వ రాజకీయాల వల్ల దేశ ప్రజలకు బీజేపీ ఏ సంకేతాలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరని ఎడల రాబోయే కాలంలో బీజేపీకి తగిన బుద్ధి ప్రజలే చెప్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి బానోత్ ప్రకాష్, శాఖ సభ్యులు బానోత్ సీతారాం నాయక్, వాంకుడోత్ మున్ని, వాంకుడోత్ హచ్య, జి.సుధాకర్, జి.చిన్న, శ్రీను, రామ్ కోటి, రాజేష్, దామ్మా, సింహాద్రి, సంతోష్, సుమన్, వి.సుధాకర్ హత్తిరామ్, బి.శ్రీను, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజే మొదలుపెట్టిన పేకాట స్థావరాలపై దాడులు





ఎస్సై రమేష్ బాబు

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ రమేష్ బాబు. డ్యూటీలో రిపోర్ట్ చేసినా తొలిరేజే పేకాట స్థావరాలపై దాడి చేసి, మండలంలో పోలీసులం ఉన్నాం అని, నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కచికల్ గ్రామ శివారు ముత్యాలు ఇటుక బట్టిల వద్ద డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతుండగా ఎస్ఐ రమేష్ బాబు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి, 17,700 నగదు, 51 పెకలు, 2బండ్లు, ఒక కారును నీ సిజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగింది

## సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో కీలకం

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం/లక్ష్మీదేవిపల్లి : ఆర్యవైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని దారా ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జగిరిన ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభకు అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజాభివృద్ధిలో అభివృద్ధిలో ఆర్యవైశ్యల ప్రాత ప్రముఖమైందన్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన ఆర్యవైశ్యులు తమ వ్యాపారాలకు పరిమితం కాకుండా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్యవైశ్య పేదలతోపాటు ఇతర వర్గాల పేదలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పాటునందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించని పరిస్థితిలో సంఘం ద్వారా తాగునీరు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, పేద కుటుంబాల వివాహాలకోసం ఆర్థిక చేయూతనందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు దారా రమేష్, నాయకులు దోసపాటి వెంకటేశ్వర్ రావు, శారద, విజయ్ భాస్కర్, రామలింగం, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దు.

జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: జిల్లాలో గత మూడు రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మండల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ, ఎంపి ఓ లతో గూగుల్ మిట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భారీవర్షాల పై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అప్రమత్తంగా ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు. వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రం అన్ని ఏర్పాటు చేసి, ప్రజలను తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని కలెక్టర్ అధికారులను సూచించారు. గోదావరికి ఎగువనున్న నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్ లు, ఎంపిడివో లు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్ లు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విద్యుత్, ఆర్ %ం% బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రోజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీ లు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ. ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. డీపీఓ పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకేపీ సీసీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జాగ్రత్తలు తీసుకుని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ సిబ్బంది ఏ ఈలు వారి వారి పరిధిలోని చెరువులను తనిఖీ చేయాలి. సందర్శించిన ఫోటోలను సమర్పించాలని, ఏదైనా అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి పూర్తి చేయాలి. ఈ ఈ ల ద్వారా నివేదికలను సమర్పించాలన్నారు. గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి. జిల్లా వైద్యాధికారి, సిబ్బంది, ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యకలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలించాలి. జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలి వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

## జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డిడి), అవినీతి అక్రమాలకు పాల్పడిన ఉద్యోగుల డిప్యూటేషన్ లను రద్దు చేయాలి

బోడ రమేష్ నాయక్

లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు



మహబూబాబాద్ మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డిడి), అవినీతి అక్రమాలకు పాల్పడిన ఉద్యోగుల డిప్యూటేషన్ లను రద్దు చేయాలి. లేనియెడల కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు దాదాపు 3 నుండి 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ట్రాన్స్ఫర్ లు చేయడం జరిగింది. కానీ కొంత మంది జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు అవినీతి, అక్రమాలకు అలవాటు పడి, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి, ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న పేద పిల్లల కడుపు కొట్టి, డైట్ బిల్లులలో దాదాపు 20 శాతం కమిషన్లు కొట్టి అక్రమ సంపాదనను సంపాదించుకుంటున్నారు. ఈ విధంగా అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ ఉద్యోగులు డిప్యూటేషన్ల పేరుతో అదే జిల్లా కార్యాలయంలో ఉద్యోగం పొందాలని చూస్తున్నారు. ఆ విధంగా అవినీతి, అక్రమాలకు అలవాటు పడ్డ ఉద్యోగుల డిప్యూటేషన్లను వెంటనే రద్దుచేసి, వారికి ఎక్కడైతే ట్రాన్స్ఫర్ అయ్యిందో అక్కడికే పంపించాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఉద్యోగులను కనుక డిప్యూటేషన్ ల పేరుతో ఇదే జిల్లా కార్యాలయంలో ఉద్యోగం కల్పిస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు హాథిరామ్ నాయక్, రవి నాయక్, కిరణ్ నాయక్, సాయి నాయక్, రాజేందర్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ బోనాల పండుగకు హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే



హనుమకొండ(గౌతమ్ న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ మామునూరు టి ఎస్ ఎస్ పి నాలుగవ పోలీస్ బెటాలియన్ సమీపంలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో జరుగుతున్న బోనాలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు హాజరయ్యారు. కాగా ఆలయ ప్రధానార్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ చైతన్య విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

విద్యార్థుల జీవితాలతో చెలగాటమా.

చదువుల ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు.


అడిగిన తల్లి తండ్రులపై పోలీసులతో కొట్టించిన యాజమాన్యం.

శ్రీ చైతన్య యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి.




రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి)(గౌతమ్ న్యూస్): రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ డివిజన్ లో ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ. శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకోవడం కొత్తేమీ కాదు.ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్న ప్రభుత్వం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం దుర్మార్గం అన్నారు. విద్యార్థులను చదువుల పేరుతో ఒత్తిడికి గురిచేస్తూ ర్యాంకులె ధ్యేయంగా విద్యా సంస్థలను నడుపుతున్నారు. అయినా ప్రభుత్వం వీటి పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నది కార్పొరేట్ విద్యసంస్థలకు అండదండగా నిలుస్తున్న పోలిసులు. మా పాపకు ఏమి జరిగిందని ప్రశ్నిస్తున్న తల్లి దండ్రులపై పోలిసులు వారిపై లాఠీ ఛార్జి చేసి వాహనాల్లో తరలించిన పరిస్థితి కనబడుతుంది విద్యార్థుల ప్రాణాలంటే శ్రీ చైతన్య యాజమాన్యానికి లెక్కలేని తనంతోనే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. అనేక సార్లు అధికారులకు ప్రభుత్వాలకు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పరిస్థితి నెలకొంది. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణంగా నిలుస్తున్న శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థలను మూసివేయాలని కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్ బి నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్, స్టాలిన్ ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, ఉదయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివ్వంపేట మండలం రెడ్యా తండా గ్రామపంచాయతీ వెంకయ్య తాండకు చెందిన పాండు పాడి గేదే విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఈరోజు పాడి గేదే మేత మేస్తూ విద్యుత్ స్తంభాన్ని తాకింది. స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదే మృతితో నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని తాండావాసులు కోరారు.

## బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా (బిఎస్ఐ) ఆధ్వర్యంలో

# ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

**బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షురాలు కమలా రాణి కొచ్చర్ల.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో బుద్ధ పూర్ణిమ (ధమ్మ చక్ర పరివర్తన దినం ) వేడుకలు కొత్తగూడెం మండలంలోని కారుకొండ రామవరం బౌద్ధ ఆరామాలు వద్ద మరియు ఆశ్రమ పాఠశాల సర్వారం లో ఘనంగా జరిగాయి. ఆ హాస్టల్ వార్డెన్ నీ ఘనంగా సన్మానించడం పిల్లలతో మొక్కలు నాటించిన బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు కమల రాణి కొచ్చర్ల మరియు కమిటీ సభ్యులు బిక్కులాల్, నబీ సాహెబ్,పార్వతి,బుచ్చయ్య,రమాదేవి, పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ చంద్రశేఖర్ విచ్చేసి పిల్లలకు బౌద్ధం గురించి,జనరల్ నాలెడ్జ్,మరియు పంచ శీలాల గురించి వివరంగా చెప్పడం జరిగింది.

## ఆధ్యాత్మిక శోభ - వైభవంగా గురుపూర్ణిమ వేడుకలు

### గురు పూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య






నందిగామ (గౌతమ్ న్యూస్): గురుపౌర్ణమి సందర్భంగా ఎక్కడ చూసినా ఆధ్యాత్మికశోభ విలసిల్లుతోంది. సాయిబాబా ఆలయాలన్నీ భక్తులతో రద్దీగా మారాయి. వేకువజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని సాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. కాగా, ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పట్టణంలో శ్రీ సద్గురు సాయినాధుని దేవస్థానం చేరుకుని బాబాను దర్శించుకున్నారు. షిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయాన్ని విద్యుత దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, పేదరికం పోవాలి, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని, ఇది రాజకీయాల ద్వారా, ప్రభుత్వాల ద్వారా సాధ్యమని అందుకు ఆశీర్వదించాలని బాబాను కోరుకున్నానని తంగిరాల సౌమ్య తెలిపారు. రాబోయే రోజుల్లో దానిని సాధిస్తామన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి మహోత్సవాన్ని ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలో శ్రీ నూకేశ్వరి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ పబ్బతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు

### ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు





నందిగామ (గౌతమ్ న్యూస్): గురుపౌర్ణమి మహోత్సవాన్ని ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలో శ్రీ నూకేశ్వరి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ పబ్బతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఆమె ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు తంగిరాల సౌమ్య గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సత్యం, ధర్మం, ధ్యానం ద్వారా జీవన గమ్యం ఏర్పరచుకోవాలని చెప్పారు. వేదవ్యాసుడి ఉపదేశాన్ని పాటించాలని, గురువుల పట్ల గౌరవంతో మెలగాలని సూచించారు. అనంతరం శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు మొక్కలు చెల్లించుకున్న ఎన్డీఏ నేతలు , ఈ కార్యక్రమంలో గ్రామ, మండల పార్టీ నాయకులు మరియు కూటమి నేతలు పాల్గొన్నారు.



## గురు పౌర్ణమి సందర్భంగా పేదలకు అన్నదానం అభినందనీయం

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం/లక్ష్మీదేవిపల్లి : పేదలకు అన్నదానం చేపట్టడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా లక్ష్మీదేవిపల్లి పాలకేంద్రం ఏరియాలోని సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం కూనంనేని ప్రారంభించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మతసామరస్యానికి ప్రతీక అని, అన్ని కులాలు, మతాలు ఏకమై పేద ధనిక తారాధమ్యం లేకుండా ఉత్సహంగా పండుగలు జరుగుపుకోవడం పూర్వికులకాలం నుంచి ఆనవాయితీగా వస్తుందని, దీన్ని నేటితరం కొనసాగించడం శుభపరిణామమన్నారు. అన్నిపండుగలు కలిసిమెలిసి జరుపుకొని మతసామరస్యాన్ని చాటాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, నేరెళ్ల రమేష్, లగడపాటి రమేష్, నాలం పాండు, సాయి, చల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాండవుల జలపాతం వద్ద పర్యాటకుల సందడి

### జాగ్రత్తగా ఉండాలని పోలీస్ శాఖ హెచ్చరిక.

బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని బయ్యారం పెద్ద గుట్ట నుండి గత మూడు రోజులుగా ఎడ తెరిపి లేని వర్షాలకు గుట్ట పై నుండి 200 మీటర్ల నుండి వరద నీటితో పాండవుల జలపాతం ఆదివారం ఎత్తి పోస్తుండటంతో జిల్లా నలు మూలల నుండి పర్యాటకులు జలపాతం వద్ద సందడి చేసేందుకు పెద్ద ఎత్తున సందడి చేస్తూ ప్రకృతి అందాలను తిలకించి ఎంజాయ్ చేస్తున్నారు.జలపాతాలు వీక్షించేందుకు టు వీలర్ ,ఫోర్ వీలర్ వాహనాలపై వచ్చి రిజర్వు ఫారెస్టు లో మూడు కిలోమీటర్ల నడక సాగిస్తూ యువత పెద్ద ఎత్తున పకృతి అందాలను తిలకించేందుకు క్యూలు కడుతున్నారు.బయ్యారం పోలీస్ వారు పర్యాటకులకు తగు జాగ్రత్తలు తీసుకోకపోతే జలపాతం నుండి రాళ్లు పడే అవకాశం ఉందని, ఏదైనా స్వీయ నియంత్రణ పాటించి తగు జాగ్రత్తలతో అక్కడికి వెళ్లాలని లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.



# పాతకొత్తగూడెం ఎస్సి కాలనీ పేదలకు అండగా ఉంటాం

### శిథిలమైన ఇండ్ల స్థానంలో పక్కా గృహాల మంజూరికి ఎమ్మెల్యే కూనంనేని కృషి.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : పాతకొత్తగూడెం ఎస్సి కాలనీ పేద కుటుంబాలకు సిపిఐ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. పట్టణంలోని పాతకొత్తగూడెంలోని ఎస్సి కాలనీని ఆదివారం సిపిఐ బృందం సందర్శించి కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరికోసం తెలంగాణ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ దళిత కాలనీ పేదలకు నాలుగు దశాబ్దాల క్రింతం అప్పటి ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేసిందని, ఈ గృహాల శిథిలావస్తకు చేరాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇండ్లు బీటలు వారి నివసించే పరిస్థితి లేకుండా పోయిందని, ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉండటంతో అధికారులు సమీపంలోని తెలంగాణ పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారని తెలిపారు. రిక్షా తొక్కుకొని, కూలీ పనులు చేసుకొని జీవించే నిరుపేద కుటుంబాలని, ప్రస్తుతం ఉపాధిలేక ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలని పేర్కొన్నారు. కాలనీలో సుమారు 50 కుటుంబాల ఇండ్లు శిథిలమై నివసించే పరిస్థితి లేకుండాపోయిందని తమపరిశీలనలో తెలిసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలుమార్లు ఈ ప్రాంతాన్ని సందర్శించి వారి ఇబ్బందులు తెలుసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లలో వీరికి తొలి ప్రాధాన్యత కల్పించి ఇండ్లు నిర్మించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారులు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి బాధిత కుటుంబాలు తరలి వెళ్లాలని, అక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాస రావు, కిలారు ప్రసాద్, మల్లేష్, పెద్ద వీరయ్య, చల్ల వెంకటేశ్వర్లు, మేకల మల్లేష్, కళ్లకుల భాస్కర్, మంగ, అశోక్, అఖిల్, గోపి, సాయి భాస్కర్, సాయి, సంజయ్ భార్గవ్, మఖ్బుల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ "అనేది ఒక ' మన మనస్సును, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే ఒక మహోన్నత సాధనం

### యోగ గురువులు సీతారాం, అశ్విని లకు ఘన సత్కారం





నందిగామ(గౌతమ్ న్యూస్): నందిగామ పట్టణంలో గురు పౌర్ణమి సందర్భంగా యూనివర్సల్ యోగ సెంటర్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు జడ్పీహెచ్ హైస్కూల్లో ఉచిత యోగా తరగతులు నిర్వహించిన సందర్భంగా యోగా గురువులు గాడిపర్తి సీతారాం, కన్నేటి అశ్విని ని నందిగామ చందర్లపాడు రోడ్ లో గల ఫ్లేవర్స్ హోటల్ హాల్ నందు ఘనంగా శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యోగా గురించి గాడిపర్తి సీతారాం మాట్లాడుతూ ప్రాణామాయం, యోగ, సుదర్శన క్రియ ద్వారా ప్రతి ఒక్కరూ రోగాల నుండి విముక్తి పొందవచ్చని అన్నారు. యోగ భోధించిన విధంగా ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకోవాలని అన్నారు. యోగా ద్వారా ఒత్తిడిలేని ఆనందమైన జీవితాన్ని పొందవచ్చని అన్నారు. యోగ గురూజీ కన్నేటి అశ్విని మాట్లాడుతూ"యోగ అనేది ఒక మనసును ఆత్మను శరీరాన్ని ఏకం చేసే ఒక మహోన్నత సాధనం"! అని యోగా ద్వారా ఒత్తిడిలేని ప్రశాంతమైన, ఆనందమైన జీవితం గడపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ మీడియా మిత్రులు, ప్రముఖులు, యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.





## బయ్యారం ఎస్ఐ గా కే.తిరుపతి బాధ్యతలు




బయ్యారం(గౌతమ్ న్యూస్): బయ్యారం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన కె.తిరుపతి ఆదివారం బాధ్యత లు చేపట్టారు.గతంలో డోర్నకల్ ఎస్ఐ విధులు నిర్వహిస్తూ బదిలీపై బయ్యారం రావడం జరిగిందనీ తెలిపారు.బయ్యారంలో బాధ్యతలు నిర్వహించిన ఎస్ఐ ఉపేందర్ పెద్ద వంగర పీఎస్ కు బదిలీ పై వెళ్లారు. బాధ్యత లు స్వీకరించే ముందు ఎస్ఐ తిరుపతి జిల్లా ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం గార్ల బయ్యారం సిఐ రవికుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ బయ్యారం మండల ప్రజలు శాంతి భద్రతల పట్ల సహాయ సహాకారాలు అందించాలని కోరారు.శాంతి భద్రతల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు.తుఫాను ప్రభావంతో ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు వెళ్ల కూడదని ,జలపాతాలు, నీటి ప్రవాహాల వద్దకు యువత వెళ్లి ప్రమాదలకు గురి కావొద్దని పిలుపునిచ్చారు.

## ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్ స్ఫూర్తితో

# 100 వ మొక్కను నాటిన కన్న



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత ఐదు సంవత్సరాలుగా రక్తదాన సేవా కార్యక్రమాలను,,బ్లడ్ క్యాంపులను ఎన్నో చేస్తున్నట్లు తెలిపిన రామవరం కన్న.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు తోచినంత సహాయాన్ని అలాగే దాతల రూపంలో కూడా సహాయాన్ని వారితో అందిస్తున్నాను,రానున్న రోజుల్లో పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలి అంటే ముందుగా మన చుట్టుపక్కల వాతావరణం మంచిగా ఉండాలి,,, అంటే ప్రకృతి!! నేను మా పాపకు ఒకటే నేర్పించాను,మన వల్ల అయినంత సహాయాన్ని అందించాలి అలాగే ప్రకృతి పట్ల ఒక బాధ్యతగా ముందడుగు వేయాలి,మొక్కలు నాటాలి అని చెప్పడం జరిగింది. మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో హరిత దీక్ష తీసుకున్న రోజు నుంచి అవకాశం ఉన్నప్పుడల్లా మొక్కలు నాటుతూ వస్తుంది,, నేటితో 100 మొక్కలు పూర్తి చేసినందుకు చాలా గర్వంగా ఉంది,ఒక తండ్రిగా ఇంతకన్నా నాకు ఏమి కావాలి దయచేసి మీరు కూడా మీ పిల్లలతో మొక్కలు నాటించాలని విజ్ఞప్తి చేసిన కన్నా. ఈ కార్యక్రమంలో కన్న కుమార్తె పారుల్ ,కొరిమి సురేష్, మర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## టైక్వాండో మాస్టర్ మొగిలి కి గురుపౌర్ణమి సందర్భంగా ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని బూడిద గడ్డ లో గురుపౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో టైక్వాండో విద్యార్థిని విద్యార్థులు ఘనంగా తమ గురువు టైక్వాండో మాస్టర్ మొగిలి ని ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించి గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి సత్యనారాయణ, నరేష్ టైక్వాండో శిక్షణ అభ్యసించిన విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులు నుంచి వర్షం కురవడం వల్ల మురికి నీరు ఇళ్లల్లో కి చేరుకొని ప్రజలు బాగా అవస్థలు పడుతున్నారు





అన్నపురెడ్డిపల్లి (గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోగల రంగాపురం గ్రామం లో గత నాలుగు రోజులు నుంచి వర్షం కురవడం వల్ల మురికి నీరు ఇళ్లల్లో కి చేరుకొని ప్రజలు బాగా అవస్థలు పడుతున్నారు. రంగాపురం గ్రామం లో రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ లేక వర్షపు నీరు డైరెక్ట్ గా ఇళ్లల్లోకి పోయి అలాగే నీరు నీలిచిపోతున్నాయి. రంగాపురం అనే మారుమూల చిన్న గ్రామం కావున ఎవరు అధికారులు త్వరితగాతినా స్పందించట్లేదు. ఇకనైనా సంబంధిత అధికారం లో ఉన్న అధికారులు రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ సెంక్షన్ అలాగే ఇందిరమ్మ ఇడ్లు ఇచ్చేలాగా స్పందించి ప్రజలు ఇబంది కి గురి కాకుండా చూసుకోవాలి అని జనసేనపార్టీ మండల నాయకుడు తాల్లూరి పవన్ తెలియజేసారు.

## మాజీ ఎమ్మెల్యే రాజయ్య కారు ఢీకొని మహిళ మృతి



వరంగల్ (గౌతమ్ న్యూస్): స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య మరో వివాదంలో చిక్కు కున్నారు. తాటికొండ రాజయ్య కారు ఢీకొని శనివారం రాత్రి ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. వరంగల్ జిల్లా కాజీపేట మండలం మడికొండ వద్ద ఈ ఘటన చోటుచేసుకుం ది. కలకోట్ల స్వప్న (40) అనే మహిళ రోడ్డు దాటుతుండ గా వేగంగా దూసుకువచ్చిన రాజయ్య కారు ఢీకొట్టడంతో స్వప్నకు తీవ్రగాయాలు అయ్యాయి. దాంతో ఆమె అక్కడిక్కడే మృతిచెందింది. ప్రమాదం అనంతరం రాజయ్య కారులో నుంచి కిందికి దిగి రక్తపు మడుగులో పడి ఉన్న మృతురాలిని చూసి వెళ్లిపోయినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. కాజీపేటలోని బాపూజీ నగర్‌లో తన కారును వదిలేసి మాజీ ఎమ్మెల్యే రాజయ్య వెళ్లిపోయినట్టు సమాచారం. కారు ఢీకొట్టిన సమయంలో నడిపింది ఎవరు అనేది స్పష్టత రాలేదు. స్థానికుల సమాచారం మేరకు.. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

# విగ్రహం ఏర్పాటు చేయాలి

**మోకుదెబ్బ నాయకులు రమేష్ గౌడ్ డిమాండ్**



నర్సంపేట(గౌతమ్ న్యూస్): దక్షిణ భారత తొలి తెలంగాణ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహం హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై వెంటనే ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుగ్గొండి మండలం చలపర్తి గ్రామంలో పోగాకు సదయ్య గౌడ్ ఇటీవల ప్రమాదవషాత్తు తాటి చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలైనాయి. విషయం తెలిసిన మోకు దెబ్బ రమేష్ గౌడ్ ఆదివారం పోగాకు సదయ్య గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా అబ్దిల్లాపూర్ మెట్టు లష్కర్ గూడ గ్రామంలో జరిగిన బహిరంగ సభ లో 1000 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేయడం హర్ష నీయమైనా, రాష్ట్రం లోని గీత కార్మికులందరికి ఉచితంగా అందించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా 7 కోట్ల 90 లక్షలు నిధులు వెంటనే విడుదల చేయాలని అయన పేర్కొన్నారు.గాయపడిన సదయ్య గౌడ్ వివరాలను వెంటనే బీసీ కార్పొరేషన్ కు, అబ్కారీ శాఖ కు పంపించడం జరుగుతుందని వివరించారు. కళ్లు గీత కార్పొరేషన్ కు మిగతా కార్పొరేషన్ మాదిరిగా చైర్మన్, కమిటీ తో పాటు 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఓసిడిఎంఎస్ చైర్మన్ బీరం సంజీవరెడ్డి, మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షులు గోడిశాల అశోక్ గౌడ్, చలపర్తి గౌడ సంగం అధ్యక్షులు అనగాని తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు కొల శ్రీనివాస్ గౌడ్, సభ్యులు దూలం తిరుమల్ గౌడ్, లగ్గొండి సుభాష్ గౌడ్, దుపటి ఆనంద్ గౌడ్, కట్ల సుధాకర్ గౌడ్, రంగు నవీన్ గౌడ్, ఇలాసారపు సతీష్ గౌడ్, కొల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులకు మంత్రి తుమ్మల క్లాస్..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో పెద్దవాగు ప్రాజెక్ట్ గండి పడడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం.. ఆయకట్ట రైతులను పరామర్శించి నీట మునిగిన ఇళ్ళను సందర్శించారు. కొత్తూరు గ్రామానికి చెందిన మురళి అనే వ్యక్తి విద్యుత్ షాక్?తో మృతి చెందిగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా.. గుమ్మడవల్లి ప్రభుత్వ కాలేజీలో అధికారులతో సమీక్షలో అన్ని శాఖల అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్లాస్ పీకారు. ఇరిగేషన్ అధికారులతో ఆయన మాట్లాడుతూ.. అసలు ప్రాజెక్ట్ గేట్లు ఎందుకని ముందుగా ఎత్తలేదని ప్రశ్నించారు. జూన్, జులైలో ఎందుకు మోటర్లపై పర్యవేక్షణ చేయలేదని అధికారులను అడిగారు. నీరు వస్తుందని తెలుసు కదా.. మీరు అబద్ధం చెప్పిన నేను ప్రజలను అడుగుతానని తుమ్మల పేర్కొన్నారు. ప్రాజెక్ట్ కూలే నాటికి జులై వచ్చి 18 రోజులు అయ్యింది.. ఆ 18 రోజుల్లో మోటార్లు ఎందుకు చెక్ చేయలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జులై 17వ తేదీనే గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి నష్టం జరిగేది కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎప్పటికప్పుడు మీకు ఎన్ని మిల్లీమీటర్లు వర్షపాతం నమోదవుతుందో తెలుసు.. అయినా ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని అధికారులప ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతారం, కొత్తూరు మండల వ్యాప్తంగా 72 ఇళ్ళు నీట మునిగాయి.. 250 మందికి నిత్యం భోజనం, ప్రతి కుటుంబానికి 10 కేజీలు బియ్యం, నిత్యావసర సరుకులు ఏర్పాటు చేయండని తుమ్మల ఆదేశించారు. మీరు మంచిగా చేయకపోతే రానున్న రోజుల్లో డెంగ్యూ, విష జ్వరాలు వస్తాయన్నారు. అందులో వేలేరుపాడు. కుకునూరు, అశ్వారావుపేట మండలాల్లో ఎక్కువగా ఉంటాయని మంత్రి తెలిపారు. హెల్త్ డిపార్ట్మెంట్? ఇంటి ఇంటికి తిరిగి వైద్యం చేయండని సూచించారు. ముందుగా నీట మునిగిన ఇళ్ళ వద్దకు మీరే వెళ్ళండి.. డాక్టర్స్ కానీ మొబైల్ వ్యానులు ఇంకా ఏమైనా కావాలంటే వెంటనే కలెక్టర్ పంపిస్తారు ఏ ఒక్కరికి జ్వరం రావద్దని తెలిపారు. అన్ని శాఖలతో సమన్వయంతో ఉంటూ ప్రతి గ్రామానికి తిరగాలి.. ఏ సమస్య ఉన్న కలెక్టర్ చెప్పాలి అంటూ పోలీస్ శాఖకు మంత్రి తుమ్మల సూచించారు. నష్టపోయిన ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా చూసుకోవాలి అంటూ వ్యవసాయ శాఖకు ఆదేశం చేశారు. హాస్టల్స్, స్కూల్స్ ప్రతి ఒక్కటి మీరు క్షుణ్ణంగా పరిశీలించి విద్యుత్ సరఫరాలో ఎటువంటి నిర్లక్ష్యం వ్యవహరించకండి అంటూ విద్యుత్ శాఖకు సూచించారు. ఏ ఒక్క పాత స్కూల్, హాస్టల్ బిల్డింగ్స్ ఉండకూడదు.. అవసరమైతే రేకులు షెడ్ వేయించండి.. ఏ ఒక్క పిల్లోడికి ప్రమాదం జరిగిందంటూ వార్తలు రావద్దని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## తీవ్ర అల్పపీడనం.. రాగల 24 గంటల్లో

# ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు



ఒడిశా తీరంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. వాయువ్యదిశగా కదులుతూ రాగల 12 గంటలలో ఛత్తీస్‌గడ్ మీదుగా ప్రయాణించి తీవ్ర అల్పపీడనం బలహీనపడనుంది. దీని ప్రభావంతో రాగల 24 గంటలలో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురవనున్నాయి. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీయనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సముద్రం అలజడిగా మారడంతో మత్స్య కారుల వేటపై నిషేధం కొనసాగుతోంది. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఇవాళ మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మోస్తరు వర్షాలు, మిగతా చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇదిలా ఉండగా.. చింతూరులో 5 సెం.మీ, అనకాపల్లిలో 3 సెంటిమీటర్లు, విశాఖలోని ఎయిర్ పోర్టు వద్ద 2 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది.

## అఖిలపక్ష సమావేశంలో

## "కన్వర్ యాత్ర" వివాదాన్ని లేవనెత్తిన ప్రతిపక్షాలు..



ఉత్తర్ ప్రదేశ్‌లో కన్వర్ యాత్ర వివాదం దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారి తీసింది. యూపీ ముజఫర్‌నగర్ జిల్లా మీదుగా సాగే ఈ యాత్ర మార్గంలోని దుకాణదారులు, తమ పేరు కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా పోలీసులు ఆదేశించారు. ఇప్పుడు ఇది వివాదాస్పదమైంది. ఈ నిబంధనలు రాజ్యాంగ వ్యతిరేకమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. వర్ణవివక్ష, హిట్లర్ నాజీ రూల్స్ అంటూ ప్రతిపక్ష నేతలు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉంటే, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ఈ రోజు జరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు కన్వర్ యాత్ర వివాదం, నీట్ పరీక్ష అంశాలను లేవనెత్తాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి గౌరవ్ గొగోయ్, జైరాం రమేష్, కే సురేష్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నాయకుడు చిరాగ్ పాశ్వాన్, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రామ్ గోపాల్ యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన సంజయ్ సింగ్, ఎంఐఎం నుంచి అసదుద్దీన్ ఓవైసీ, ఎన్సీపీ నుంచి ప్రఫుల్ పటేల్ హాజరయ్యారు. ఈ సమావేశాంలో కన్వయ్ యాత్ర మార్గంలో తినుబండారాల యజమానులు తమ పేర్లను ప్రదర్శించాలని ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద ఉత్తర్వులను సమాజ్‌వాదీ పార్టీ, ఆప్ లేవనెత్తాయి. కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ స్థానం ప్రతిపక్షానికి కేటాయించాలని, ఆ స్థానాన్ని ఖాళీగా ఉంచకూడదని కోరారు. జనతాదల్, ఎల్జేపీ పార్టీలు బీహార్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా డిమాండ్‌ని లేవనెత్తారు. ఏపీకి కూడా ప్రత్యేక హోదా కేటాయించాలని వైఎస్సార్సీపీ కోరింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 22 నుంచి ప్రారంభం కానున్నాయి. జూలై 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. నీట్ పేపర్ లీక్, వరసగా రైలు ప్రమాదాలపై ప్రతిపక్షాలు బీజేపీని ఇరుకున పెట్టేందుకు అస్త్రాలను రెడీ చేసుకుంటున్నాయి.

## చరిత్ర సృష్టించనున్న నిర్మలా సీతారామన్..



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ఏడో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. జులై 22 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతో వరుసగా ఏడు బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన తొలి ఆర్థిక మంత్రిగా సీతారామన్ రికార్డులకెక్కనున్నారు. ఆరు బడ్జెట్లు సమర్పించిన మొరార్జీ దేశాయ్ రికార్డును ఆమె బద్దలు కొట్టనున్నారు. 1959 నుంచి 1964 వరకు దేశ ఆర్థిక మంత్రిగా పనిచేసిన దేశాయ్.. ఆరు సార్లు రికార్డు స్థాయిలో బడ్జెట్లు సమర్పించారు. వాటిలో ఐదు పూర్తి బడ్జెట్లు మరియు ఒకటి మధ్యంతర బడ్జెట్. మధ్యంతర కేంద్ర బడ్జెట్ 1 ఫిబ్రవరి 2024న సమర్పించబడింది. బడ్జెట్ సన్నాహాల్లో భాగంగా.. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవస్థలోని వివిధ వాటాదారులతో అనేక రౌండ్ల సంప్రదింపులను పూర్తి చేశారు. ఈ సమావేశాలు జూన్ 20న ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీతారామన్ ట్రేడ్ యూనియన్‌లు, విద్య మరియు ఆరోగ్య రంగం, ఉపాధి మరియు నైపుణ్యాలు,ఎంఎస్ఎమ్ఈ, వాణిజ్యం,సేవలు, పరిశ్రమలు, ఆర్థికవేత్తలు, ఆర్థిక రంగం, క్యాపిటల్ మార్కెట్‌ల ప్రతినిధులతో పాటు మౌలిక సదుపాయాలు, ఇంధనం, పట్టణ రంగాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. సమావేశాల సందర్భంగా.. ఆర్థికవేత్తలు మూలధన వ్యయాన్ని పెంచడం, ద్రవ్య లోటును తగ్గించడం వంటి అనేక ముఖ్యమైన అంశాలపై చర్చించారు. రానున్న బడ్జెట్‌లో ఉపాధి కల్పనతో పాటు ఆర్థిక లోటును తగ్గించడంపై దృష్టి సారించాలని ఆర్థికవేత్తల బృందం మంత్రిత్వ శాఖకు సూచించింది. రానున్న బడ్జెట్‌లో ప్రభుత్వం మూలధన వ్యయాన్ని పెంచాలని పరిశ్రమల సంఘం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సూచించింది. మూలధన వ్యయాన్ని పెంచాల్సిన అవసరాన్ని ఆర్థికవేత్తలు కూడా నొక్కి చెప్పారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని రైతు సంఘాలు ఆర్థిక మంత్రిని కోరాయి. నైపుణ్యం మరియు ఉపాధి రంగాలకు చెందిన ప్రతినిధులు శ్రామిక శక్తిని మెరుగైన వినియోగానికి యువతకు నైపుణ్యాలను అందించడానికి మార్గాలను సూచించారు. ఈ ఏడాది వర్షాకాల సమావేశాల్లో ఆగస్టు 12 వరకు 19 సమావేశాలు జరగనున్నాయి. మోడీ ప్రభుత్వం ఆరు బిల్లులను ప్రవేశపెడుతుంది. వీటిలో ఎయిర్‌క్రాఫ్ట్ చట్టం, జమ్మూ కాశ్మీర్ బడ్జెట్‌కు పార్లమెంటు ఆమోదం ప్రధానమైనవి. జూలై 23న బడ్జెట్ ప్రకటన అనంతరం ప్రభుత్వం ఆర్థిక బిల్లును కూడా ప్రవేశపెట్టనుంది. ఇతర బిల్లుల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్, ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ లెజిస్లేషన్ 2024, బాయిలర్ బిల్లు, కాఫీ (ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్) బిల్లు మరియు రబ్బర్ (ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్) బిల్లు ఈ ఏడాది వర్షాకాల సెషన్‌లో ప్రవేశపెట్టబడతారు.

# వ్యూహాత్మక స్వతంత్రత – అమెరికా ముప్పు




ప్రధాని నరేంద్ర మోడీ జులై 9, 10 తేదీలలో జరిపిన మాస్కో పర్యటనతో భారత రష్యాల మధ్య వార్షిక శిఖరాగ్ర సమావేశాల ప్రక్రియ తిరిగి మొదలైంది. 2021లో అధ్యక్షుడు పుతిన్ ఢిల్లీ సందర్శన సమయంలో గత పర్యాయం శిఖరాగ్ర సభ జరిగింది. ప్రస్తుత పర్యటనతో భారత రష్యాల వ్యూహాత్మక భాగస్వామ్యం దృఢతరం కావడానికి దారితీసింది. ఈ చర్చల తర్వాత వెలువడిన సంయుక్త విజన్ ప్రకటన గతంలో వలె గాక ఈసారి ఆర్థిక సహకారం, వాణిజ్యంపై దృష్టి కేంద్రీకరించింది. 2030 నాటికి వాణిజ్యాన్ని 10,000 కోట్ల డాలర్లకు పెంచాలని నిర్ణయమైంది. పాశ్చాత్య దేశాల ఆంక్షల నేపథ్యంలో రష్యా నుంచి రాయితీ రేట్లతో భారీ ఎత్తున దిగుమతి అవుతున్న చమురు తాలూకూ చెల్లింపుల దృష్ట్యా ఈ లక్ష్యం సాధ్యమయ్యేదే. దాంతో పాటే ఇరు దేశాల సైనిక, సైనిక సాంకేతిక సహకారానికి సంబంధించిన ఇరు ప్రభుత్వాల స్థాయి కమిషన్ తదుపరి సమావేశం ఈ ఏడాది ద్వితీయార్థంలో జరుగుతుందని కూడా ఈ సంయుక్త ప్రకటన వెల్లడించింది. సైనిక సహకారం సంయుక్త పరిశోధన, అభివృద్ధి దిశగా పునర్నిర్దేశితం అవుతుంది. అధునాతన రక్షణ సాంకేతిక పరిజ్ఞానం, వ్యవస్థలను కలసికట్టుగా అభివృద్ధి పర్చడం, ఉమ్మడిగా ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ఇది కీలకమైన అడుగు. సైనిక పరికరాల కొనుగోలులో భారత్‌కు రష్యాతో సన్నిహిత బంధాలున్నాయి. ఉమ్మడి ఉత్పత్తి దిశగా ముందుకు పోవడంలో ఇది ముఖ్యమైన అడుగు అవుతుంది.

### అమెరికా ప్రతికూల వ్యాఖ్యలు

మోడీ మాస్కో పర్యటన, పుతిన్‌తో శిఖరాగ్ర సమావేశంపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ యంత్రాంగం, ప్రతినిధి నుంచి విమర్శలు ఎదురైనాయి. "ఆధారపడదగిన దీర్ఘకాల విశ్వసనీయ భాగస్వామిగా రష్యాపై పందెం కాయడం.. అంత మంచి పందెం కాదు" అని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివాన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో రష్యాను సమిష్టి లక్ష్యంగా పెట్టుకుని అంతర్జాతీయంగా అది ఏకాకి అయిపోతుందని చూపించడం కోసం వాషింగ్టన్‌లో నాటో సమావేశం జరుగుతున్న సమయంలోనే మోడీ మాస్కో సందర్శన అమెరికాకు ప్రత్యేకించి ఆగ్రహం తెప్పించింది. నాటో సదస్సు ద్వారా అమెరికా ఏదైతే చాటదలచుకుందో దానికి మోడీ పర్యటన అవరోధం కలిగించింది. ఇండియా ఇప్పుడు తన వ్యూహాత్మక మిత్ర దేశం గనక తదనుగుణంగా ప్రవర్తించాలని అమెరికా సంకేతాలిస్తున్నది. "భారత అమెరికా రక్షణ రంగ భాగస్వామ్యం ప్రపంచాన్ని ప్రభావితం చేసే అతి ముఖ్యమైన అంశంగా వుంటుంది. అయితే ఏది ఎలా పోయినా అదే చెల్లుబాటవుతుందని మాత్రం అనుకోకూడదు" అని భారతదేశంలో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి హెచ్చరించారు. "భారత దేశం తన వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని ఇష్టపడుతుందని నాకు తెలుసు. కానీ సంఘర్షణ వేళల్లో వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి అనేదేమీ వుండబోదు" అని ఆయన మరింత సూటిగా హెచ్చరిక చేశారు. భారత దేశం తమతో పెట్టుకున్న వ్యూహాత్మక రక్షణ సంబంధాల పరంగా అనేక అంశాలకు కట్టుబడి వుండాలని మోడీ సర్కారును అమెరికా హెచ్చరిస్తున్నదన్నమాట. అందుకు అనుగుణంగా వ్యవహరించాలని గుర్తు చేస్తున్నది. 2003లో అమెరికా ఇరాక్‌ను దురాక్రమణ చేసినప్పుడు, ఆ దేశ సైనిక చర్యను ఇండియా విమర్శించిన కాలమొకటి వుంది. కానీ ఆ పరిస్థితులు మారిపోయాయి. ఆ సమయంలో భారత దేశం అమెరికాతో ఎలాంటి సైనిక, వ్యూహాత్మక ఒప్పందాలు కుదుర్చుకోలేదు. వ్యూహాత్మక భాగస్వామి కాలేదు. కానీ ఇప్పుడు అమెరికా చెప్పే ప్రకారం అమెరికా నాటో ఉక్రెయిన్‌కు సహాయం చేస్తున్నప్పుడు ఆ విషయంలో ఇండియా వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని ప్రదర్శించడానికి లేదు.

### మోడీ సర్కారు నేర్వాల్సిన పాఠాలేంటి?

ఈ ఉదంతంలో మోడీ ప్రభుత్వం నేర్చుకోవలసిన పాఠాలు కొన్ని వున్నాయి. ఆయన పర్యటన ముగిసిన వెంటనే అమెరికా జాతీయ భద్రతా కార్యదర్శి సులివాన్ భారత దేశ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాట్లాడారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జులై చివరలో టోక్యోలో జరపాలనీ, ఆ దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం ఏడాది చివరలో నిర్వహించాలనీ ఉభయులూ మాట్లాడుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఇండో పసిఫిక్ ప్రాంతంలో తాను పూర్తిగా అమెరికా నేతృత్వ కూటమికే కట్టుబడి వున్నానని మరోసారి భరోసా ఇచ్చేందుకు భారత దేశం ప్రయత్నిస్తున్నది. అమెరికాలో బైడెన్ పాలనా కాలం ప్రస్తుతం ముగింపునకు వచ్చింది. అయినా సరే ఆసియా పసిఫిక్ ప్రాంతంలో తమ వ్యూహాత్మక సైనిక లక్ష్యాలకు కట్టుబడి వుండేలా ఇంకా భారతదేశంపై ఒత్తిడి పెట్టాలని అమెరికా భావిస్తున్నది. భారత దేశ విదేశాంగ విధానంలో వ్యూహాత్మక విజన్‌లో వైరుధ్యం ఇక్కడే వస్తుంది. ప్రస్తుతం విస్తరించబడిన బ్రిక్స్ కూటమిలోనూ, షాంఘై సహకార కూటమిలోనూ ఇండియా ముఖ్యమైన సభ్య దేశంగా వుంది. దక్షిణాది దేశాల అంతర్జాతీయ కూటములలో ప్రధాన వాణిగా వుండాలని ఇండియా కోరుకుంటూనే వుంది. కాని ఆసియాలో అమెరికా బండికి ముడి వేసుకోవడం ద్వారా దాని వ్యూహాత్మక స్వతంత్రం ఇప్పటికే చాలా వరకూ దెబ్బ తిన్నట్టయింది. ఇక అమెరికాకు సంబంధించినంత వరకూ ఉమ్మడి విలువలు, రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాలు ఒక చోటికి చేరడం వంటి మాటలు ఎన్ని చెప్పినా నిజంగా దాని దృష్టిలో వున్న విలువ ఒకటే. చైనాకు వ్యతిరేక శక్తిగా భారత్‌ను ఉపయోగించుకోవడమే దాని ఉద్దేశం.

### చైనాతో పరిష్కారం జరిగితే

అమెరికాకు వున్న ఈ ఉద్దేశం మన జాతీయ ప్రయోజనాలకు అనుగుణమైంది కాదని మోడీ ప్రభుత్వం గుర్తించవలసి వుంది. భారత దేశ వ్యూహాత్మక స్వతంత్రత, స్వతంత్ర విదేశాంగ విధానం అనుసరించడంతో అది ముడిపడి వుంది. చైనాతో విభేదాలు పరిష్కరించుకోవడానికి, ప్రత్యేకించి సరిహద్దు సమస్యపై వున్నవాటిపై కేంద్రీకరించడానికి ఇండియా మరిన్ని చర్యలు తీసుకోవాలి. ఈ రంగంలో గనక ముందడుగు వేయగలిగితే తన వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి ఇండియాకు మరింత సత్తా సమకూరుతుంది. తన జాతీయ ప్రయోజనాలకు దోహదం చేసే అనేక విధానాలను రూపొందించుకునే వీలు కలుగుతుంది. ఇది జరగాలంటే అమెరికాతో రక్షణ ఒప్పందాల నుంచి బయటకు రావలసి వుంటుందని కూడా చెప్పవలసి వుంది.

# నీట్ ఫలితాల్లో.. రాజ్‌కోట్ రహస్యం!



న్యూఢిల్లీ, : గుజరాత్‌లోని రాజ్‌కోట్..! ఆ నగరంలోని వేర్వేరు పరీక్ష కేంద్రాల్లో 22,701 మంది నీట్-యూజీ పరీక్ష రాశారు. వారిలో కనీవినీ ఎరగని రీతిలో.. రికార్డు స్థాయిలో 85% మంది ఎంబీబీఎస్‌లో చేరేందుకు అర్హత మార్కులను సాధించారు..! ఈ నగరంలోని ఆర్కే యూనివర్సిటీ అనుబంధ కళాశాలు స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కేంద్రంలో పరీక్ష రాసినవారి ఫలితాలను పరిశీలిస్తే.. 700-720 మధ్య స్కోరు వచ్చిన వారు 12 మంది ఉన్నారు. 115 మందికి 650-699 మధ్య, 259 మందికి 600-649 మధ్య, 403 మందికి 550-599 మధ్య స్కోర్లు వచ్చాయి..! రాజ్‌కోట్‌లోని మిగతా కేంద్రాల్లోనూ ఇలాంటి ఫలితాలే కనిపించాయి. సుప్రీంకోర్టు ఆదేశాలతో కేంద్రాలు, నగరాల వారీగా జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ(ఎన్టీఏ) శనివారం నీట్ ఫలితాలను విడుదల చేసింది. ఈ ఫలితాల్లో.. గుజరాత్‌లోని రాజ్‌కోట్, రాజస్థాన్‌లోని సీకర్ నగరాల్లోని కేంద్రాల్లో దిమ్మదిరిగే ఫలితాలు కనిపించాయి. సీకర్ నగరంలోని విద్యాభారతి సీకర్ కేంద్రంలో 8 మంది 700-720 మధ్య, 69 మంది 650-699 మధ్య, 155 మంది 600-649 మధ్య, 241 మంది 500-599 మధ్య మార్కులను సాధించారు. సీకర్‌లోని మిగతా కేంద్రాల్లోనూ దాదాపు ఇలాంటి ఫలితాలే కనిపించాయి. ఎంతలా అంటే.. ఈ నగరంలోని కేంద్రాల్లో పరీక్షలు రాసిన వారిలో 650-720 మధ్య స్కోరును ఏకంగా 2,037 మంది సాధించారు. ఇక్కడ ఫలితాలు జాతీయ సగటు కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. నీట్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు సాధించాలంటే.. 720 స్కోరుకు గాను.. 650కి పైనే సాధించాల్సి ఉంటుంది. ఈ కోవలో దేశవ్యాప్తంగా టాప్ 30 వేల ర్యాంకులు ఉంటాయి. ఒక్క సీకర్ నగరంలోనే 15 శాతం(2,037 మంది) అభ్యర్థులు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీటుకు అర్హత సాధించడం గమనార్హం..! ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్‌కు అర్హులయ్యే మిగతా 85% మంది దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాలకు చెందినవారని భావిస్తే.. తప్పులో కాలేసినట్లే..! హరియాణా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని విద్యార్థులు ఆ స్థాయిలో మార్కులను సాధించారని తాజా ఫలితాలు చెబుతున్నాయి. గతంలో విడుదలైన ఫలితాల్లో హరియాణాలోని హర్‌దయాళ్ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఏడుగురికి ఏకంగా 100 పర్సంటైల్ వచ్చిన విషయం తెలిసిందే..! గత నెల నిర్వహించిన రీటెస్ట్ తర్వాత.. తాజా ఫలితాల్లో మాత్రం ఆ కేంద్రంలో అత్యధిక స్కోరు 682 మాత్రమే..! అది కూడా కేవలం ఒక్క విద్యార్థి ఈ ఘనతను సాధించారు. మరో 13 మంది 600కుపైగా మార్కులు తెచ్చుకున్నారు. హర్‌దయాళ్ పబ్లిక్ స్కూల్‌లో గతంలో నీట్ పరీక్ష రాసిన ఏడుగురు విద్యార్థులు 720 స్కోరు సాధించటం, మరో ఇద్దరికి 718, 719 స్కోర్లు రావడం(నీట్ మూల్యాంకనం ప్రకారం ఈ స్కోర్లు సాధ్యం కానేకాదు) పలు అనుమానాలు రేకెత్తించిన విషయం తెలిసిందే. పలు రాష్ట్రాల్లో పేపర్‌లీక్ అయిందని వార్తలు రావటం, కొందరు విద్యార్థులకు వివాదాస్పద రీతిలో అదనపు మార్కులు కలపటం వంటి చర్యల నేపథ్యంలో.. నీట్ అంశం మీద సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. 1,563 విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు గత నెల 24న నిర్వహించిన నీట్ రీటెస్టులో 1,563 మందికిగాను దాదాపు 800 మంది మాత్రమే హాజరయ్యారు. సుప్రీంకోర్టు తదుపరి విచారణ సోమవారం జరగనుంది. కాగా.. మే 5న నీట్ పరీక్షకు 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.

### ఇకపై రెండంచెలుగా నీట్?

ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పలు వివాదాలకు కేంద్రంగా మారుతుండటంతో.. ఆ పరీక్ష నిర్వహణలో కీలకమార్పులు చేపట్టాలని కేంద్రప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఇక మీదట ప్రిలిమ్స్, ఫైనల్స్ పద్ధతిలో రెండంచెలుగా ఈ పరీక్షను నిర్వహించటం, రెండింటినీ ఒకే సంస్థకు అప్పగించకుండా.. వేర్వేరు సంస్థలకు బాధ్యతలు ఇవ్వటం వంటి ఆలోచనలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. దీనిపై కేంద్రానికి చెందిన ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ, "సీట్ల సంఖ్య, ప్రిలిమినరీ స్కోరు ఆధారంగా కటాఫను నిర్ణయించటం, సీట్ల సంఖ్యకు నాలుగైదు రెట్ల సంఖ్యలో ఫైనల్‌కు అభ్యర్థులను ఎంపిక చేయటం వంటి అంశాలపై కసరత్తు జరుగుతోంది. ప్రిలిమ్స్‌ను రాతపరీక్షలాగే నిర్వహించినా, ఫైనల్స్‌ను కంప్యూటర్ ఆధారితంగా (సీబీటీ) జరపటం వంటి ప్రత్యామ్నాయాలూ చర్చకు వస్తున్నాయి. ప్రిలిమ్స్‌ను ఎన్టీఏకు అప్పగిస్తే ఫైనల్స్‌ను సీబీఎస్ఈ, ఎయిమ్స్ వంటి ఇతర సంస్థలకు అప్పగించటాన్నీ పరిశీలిస్తున్నారు" అని వెల్లడించారు. దీనివల్ల అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి.. కేటాయింపులు పెంచాల్సిందే..!



21వ శతాబ్దంలో భారతీయ యువత ప్రపంచంతో పోటీ పడాలని వారికి నాణ్యమైన విద్యను అందించాలని, వారిలో సృజనాత్మకతను పెంచాలని భారత ప్రభుత్వం 29 జూలై 2020 రోజున నూతన జాతీయ విద్యా విధానం-2020 ను తీసుకొచ్చింది. దీని ప్రకారం భారతదేశ జీడీపీలో విద్యారంగానికి కనీసం 6% నిధులను కేటాయించాలి. గత ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వ బడ్జెట్లో కేవలం 2.9% నిధులు (1,12,899 కోట్లు) మాత్రమే కేటాయించడం శోచనీయం. ప్రపంచంలో నాణ్యమైన విద్యను అందించే దేశాలు వాటి బడ్జెట్లో 6 % కన్నా ఎక్కువ నిధులనే కేటాయిస్తున్నాయి. ఉదాహరణకి నార్వే, చీలి దేశాల్లో 6.6%, ఇజ్రాయిల్, న్యూజిలాండ్ లు 6.2% ఇంగ్లాండ్ 6.1% అమెరికా 6% నిధులు కేటాయించి నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. స్వతంత్ర భారతంలో ఇప్పటివరకు విద్యారంగానికి ఆరు శాతం పైగా నిధుల కేటాయింపు ఎప్పుడూ జరుగలేదు. ఇది పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనం. ఇప్పటికైనా పాలకులు రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తారని ఆశిద్దాం.

### అతి పెద్ద విద్యా వ్యవస్థే కానీ..

ప్రజల జీవన ప్రమాణాలు వారి సామాజిక ఆర్థిక స్థితిగతులు వారికి అందించే విద్యపై మాత్రమే ఆధారపడి ఉంటాయి. 1964 లో కొఠారి కమిషన్ ప్రతిపాదన ప్రకారం దేశ జీడీపీలో విద్యారంగానికి కనీసం 6% బడ్జెట్ కేటాయింపులు చేయాలని సూచించారు. 1986 జాతీయ విద్యా విధానం కూడా కొఠారి కమిషన్ చేసిన ప్రతిపాదనను అంగీకరించింది. ఈ ప్రతిపాదన ఇప్పటికే అమలు కాలేదు. 26.5 కోట్ల మంది విద్యార్థులు, 14.9 లక్షల పాఠశాలలు మరియు 95 లక్షల మంది ఉపాధ్యాయులతో భారతీయ విద్యా వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యా వ్యవస్థగా గుర్తింపు పొందింది. అతి పెద్ద ప్రజాస్వామిక దేశం అతిపెద్ద విద్యావ్యవస్థలో ఉన్న మనం విద్యారంగంలో అనేక విద్యాసంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ ప్రజలకు పూర్తి స్థాయిలో నాణ్యమైన విద్య అందించడంలో సఫలీకృతం కాలేకపోయాం.

### విద్యలో మన వైఫల్యానికి అదే కారణం

నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ ప్రకారం భారతదేశంలో నాణ్యమైన విద్య అందించకపోవడానికి ప్రధాన కారణాలుగా విద్యారంగానికి సరైన బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, దేశంలో 33 శాతం టీచర్లు అర్హత కలిగిన వారు అందుబాటులో లేకపోవడం, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు టీచర్లు అందిపుచ్చుకోకపోవడం, మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు రాణించేలా వారిలో సృజనాత్మకతను పెంచేలా కరికులం లేకపోవడం, దేశంలోని మెజారిటీ బడుల్లో మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడం ప్రధానంగా మంచినీరు, పారిశుధ్య నిర్వహణ, విద్యుదీకరణ తరగతి గదులు చాలినంత అందుబాటులో లేకపోవడం. వీటన్నింటికీ మూల కారణం బడ్జెట్లో విద్యారంగానికి నిధులు అధికంగా కేటాయించకపోవడం.

### రెండూ భాషల్లోనూ చదవరాదు

అసర్ రిపోర్ట్ -2023 ప్రకారం భారత దేశంలోనీ 26 రాష్ట్రాల్లో 28 జిల్లాల్లో 34,745 మంది 14-18 వయసు గల వారిని సర్వే చేస్తే వారిలో 42.7% ఇంగ్లిష్‌లో కనీసం రెండు వాక్యాలు కూడా చదువలేకపోతున్నారు. 2 వతరగతి పాఠ్య పుస్తకాలను వారి ప్రాంతీయ భాషల్లో చదవడం లేదు. కేవలం 43% మాత్రమే చతుర్విధ ప్రక్రియలు చేయగలుగుతున్నారు. ఈ రిపోర్టు ఆధారంగా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు లోపించాయని మనకు స్పష్టంగా తెలుస్తుంది. 86.8% విద్యార్థులు మాత్రమే ఏదో ఒక కాలేజీలో కానీ స్కూల్లో గాని చదువుతున్నారు. మిగతావారు చదువుకోవడం లేదు. ప్రఖ్యాత అమెరికా సంస్థ BAV గ్రూప్, వార్టన్ స్కూల్ ఆఫ్ యూనివర్సిటీ తయారుచేసిన వార్షిక నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యను అందించడంలో అమెరికా, ఇంగ్లాండ్ మొదటి రెండు స్థానాల్లో ఉండగా భారతదేశం 32వ స్థానంలో ఉంది. ఈ సర్వేను 78 దేశాల్లో వేల మంది ప్రజలతో ఈ సంస్థ నిర్వహించడం విశేషం.

### సరైన విద్య లేకే.. విద్యార్థుల వలస

భారత ప్రభుత్వం పార్లమెంట్లో అధికారికంగా తెలిపిన వివరాల ప్రకారం భారతదేశం నుండి ఉన్నత చదువులకు వివిధ దేశాలకు వెళ్తున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నారు. గతంతో పోలిస్తే 2023లో 68% పెరుగుదలతో 7,50,365 మంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం వేరే దేశాలకు తరలి వెళ్లారు. ఒక సర్వే ప్రకారం ఇది ఇలాగే కొనసాగితే 2024 సంవత్సరంలో భారతదేశం నుండి 18 లక్షల విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం వేరే దేశాలకు వెళ్లే అవకాశం ఉంది. దేశంలో ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో ఈ విధంగా విద్యార్థులు వేరే దేశాలకు వెళ్తున్నారు.

### నాణ్యమైన విద్య ప్రభుత్వ బాధ్యత

సాధారణంగా కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రవేశపెడతారు. సార్వత్రిక ఎన్నికలు వల్ల ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. నూతనంగా కొలువుతీరిన కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఈనెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. దేశంలోని బడుగు బలహీన వర్గాలకి నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికైనా పాలకులు రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తారని, ప్రపంచ స్థాయి విద్యను అందుకోవడం కోసం భారతీయ విద్యార్థులు పాశ్చాత్య దేశాలకు వలస వెళ్లడాన్ని నియంత్రిస్తారని ఆశిద్దాం.

# బంగ్లాదేశీయులకు ఆశ్రయం ఇస్తా.. మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్య..



ఓ వైపు భారత సైన్యం బంగ్లాదేశీ చొరబాటు దారులను అడ్డుకునేందుకు కృషి చేస్తుంది. మరోపైపు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బంగ్లాదేశీయులకు ఆశ్రయం కల్పిస్తానంటూ సంచలన ప్రకటన చేశారు. శరనార్థులు బెంగాల్ తలపులు కొడితే సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానంటూ వ్యాఖ్యానించారు. శరణార్థులపై ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని ప్రస్తావిస్తూ..ఈ హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్ హింసాకాండ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ భారీ ప్రకటన చేశారు. ఆదివారం కోల్‌కతాలో అమరవీరుల దినోత్సవ ర్యాలీ సందర్భంగా విక్టోరియా హౌస్ ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో మమతా బెనర్జీ బంగ్లాదేశ్ ప్రజలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బంగ్లాదేశీయుల కోసం పశ్చిమ బెంగాల్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులకు సంబంధించిన విషయాలను మనం ప్రేరేపించకూడదని మమతా బెనర్జీ అన్నారు. బంగ్లాదేశీయులు మా తలుపు తడితే వారికి ఆశ్రయం ఇస్తామన్నారు. శరణార్థులపై ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని ప్రస్తావిస్తూ.. "హింసాత్మక బంగ్లాదేశ్‌లో బెంగాల్ నివాసితువుల బంధువులకు నేను పూర్తి మద్దతునిస్తాను. మీరు బెంగాల్ తలుపు తడితే, నేను మీకు సహాయం చేస్తాను." అని ఆమె చెప్పారు. బంగ్లాదేశ్‌లో ఉన్న మీ కుటుంబ సభ్యులకు.. చదువుకోవడానికి అక్కడికి వెళ్లిన వాళ్లకుచికిత్స కోసం వెళ్లి తిరిగి రాలేని వారికి సాయం అందిస్తానన్నారు. ఆమె మాట్లాడుతూ, "నేను బంగ్లాదేశ్ గురించి మాట్లాడలేను. ఎందుకంటే అది వేరే దేశం. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా.. భారత ప్రభుత్వం చేతుల్లో ఉంది. కానీ నిస్సహాయ ప్రజలు బెంగాల్ తలుపు తడితే.. ఖచ్చితంగా వారికి ఆశ్రయం ఇస్తా. ఈ విషయానికి నేను కట్టుబడి ఉంటా.. ఎందుకంటే దీనిపై ఐక్యరాజ్యసమితి తీర్మానం ఉంది. ఎవరైనా శరణార్థులు ఉంటే.. పరిసర ప్రాంతం వారికి ఆశ్రయం కల్పిస్తుంది." అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ప్రమాద అంచుల్లో యునెస్కో గుర్తింపు ఉన్న రామప్ప దేవాలయం..



ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి ముంపు పొంచి ఉందా.. యునెస్కో గుర్తింపు పొందిన తర్వాత కూడా రామప్ప అభివృద్ధికి సరైన చర్యలు తీసుకోవడం లేదా అంటే అవుననే అంటున్నారు స్థానికులు. చిన్నపాటి వర్షానికి రామప్ప దేవాలయం పైకప్పు నుంచి నీరు కురవడమే ఎందుకు నిదర్శనం అంటున్నారు. ప్రమాదపు అంచుల్లో ఉంది రామప్ప దేవాలయం. యునెస్కో గుర్తింపు పొందిన తర్వాత రామప్ప అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తాం అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ విడుదల చేయలేదు. రామప్ప ఆలయాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ఉపాలాయాలకు పునరుద్ధరిస్తామని పురావస్త అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఆశించిన స్థాయిలో పనులు జరగలేదు.. నిధులు మంజూరు కాలేదు. దీంతో రామప్ప అభివృద్ధి నత్తనడకన సాగుతుంది. మరోవైపు రామప్ప ఆలయానికి ప్రస్తుతం ముంపు పొంచి ఉంది అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం వర్షానికి కురుస్తోంది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రామప్ప ప్రధానాలయానికి ఈశాన్యం వైపున ఉన్న రెండు పిల్లర్లతో పాటు పలు చోట్ల వర్షపు నీరు ఆలయంలోకి వచ్చి చేరుతోంది. భారీ వర్షాలకు ఆలయ పైకప్పుకు లీకేజీలు ఏర్పడి దేవాలయం వర్షపు నీటితో బురదమయంగా మారుతోంది. గతంలో పైకప్పు నుండి నీరు కురుస్తుండటం, కేంద్ర పురావస్తుశాఖ అధికారులు ఆలయ పైకప్పుకు మరమ్మతులు చేశారు. అయిన లీకేజీ సమస్య తీరడం లేదు. 2018లో మొదలైన లీకేజీల సమస్యను ఆపేందుకు ఆపేందుకు చర్యలు తీసుకున్నారు. ఇక యునెస్కో రైస్?లో నిలిచిన రామప్పకి ఇలాంటి సమస్య ఉండకూడదు అంటూ.. 2020లో తిరిగి పై కప్పుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టారు. ఆలయ పైకప్పు పై జాలీ ఏర్పాటు చేసి దానిపై దంగుసున్నం, కరక్కాయ, నల్లబెల్లం, ఇటుక పొడి, ఇసుక కలిపిన మిశ్రమాన్ని (పీఓపీ)వేసి లీకేజీలు పూడ్చివేశారు. అయితే మళ్ళీ నాలుగేళ్ల తర్వాత యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయం కురుస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో పర్యాటకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రామప్ప ఆలయం పైకప్పు నుంచి నీళ్ళు కురుస్తున్న నేపథ్యంలో యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకి ముప్పు ఉంటుందని భయం స్థానికుల వెంటాడుతుంది. వెంటనే వీటిని మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందంటూ గుర్తు చేస్తున్నారు. మరోవైపు ఆలయం చూసేందుకు వచ్చినటువంటి భక్తులు.. ఆలయం మొత్తం తడిచిపోవడంతో కనీసం కూర్చోవడానికి కూడా వీలు లేకుండా ఇబ్బంది పడాల్సిన పరిస్థితిలో ఆలయంలో కనిపిస్తుంది.

## మోడీ సర్కార్ ఎక్కువ కాలం ఉండదు, త్వరలో పడిపోతుంది..




బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో ఈ రోజు 'ధర్మతల ర్యాలీ'ని నిర్వహించారు. కోల్‌కతాలో జరిగిన ఈ ర్యాలీలో సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. మతం పేరిట దేశాన్ని విభజించేందుకు కుట్రలు పన్నుతున్న శక్తులు తాత్కాలికంగా విజయం సాధించవచ్చు కానీ, అంతిమంగా ఓడిపోతాయని అన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రజలు బీజేపీని ఓడించారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వారు చుట్టం చూపుగానే ఉంటారని, కేంద్రంలోని ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదని, త్వరలోనే పడిపోతుందని జోశ్యం చెప్పారు. బెంగాల్ ప్రజలు బీజేపీతో పోరాడారని, ఉత్తర్ ప్రదేశ్‌లో కూడా ఇదే జరిగిందని చెప్పారు. ఢిల్లీ ప్రభుత్వంలో కూర్చున్న వ్యక్తులు కొద్ది రోజులు మాత్రమే అధికారంలో ఉంటారని, వారిది నడిచే సర్కార్ కాదని, పడిపోయే సర్కార్ అని ఆయన చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికల్లో ఎస్పీ కనబరిచిన ఫలితాలను సీఎం మమతా బెనర్జీ ప్రశంసించారు. యూపీలో మీరు ఆడిన ఆట బీజేపీ ప్రభుత్వాన్ని బలవంతంగా రాజీనామా చేయాల్సి ఉంది, కానీ సిగ్గులేని ప్రభుత్వం కేంద్ర ఏజెన్సీలను, ఇతర మార్గాలను దుర్వినియోగం చేస్తూ అధికారంలో కొనసాగుతోందని మండిపడ్డారు. ర్యాలీకి హాజరైన అఖిలేష్ యాదవ్‌కు మమతా బెనర్జీ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంపై అఖిలేష్ చేసిన వ్యాఖ్యలకు మమతా మద్దతు ఇచ్చారు. కేంద్రంలోని ప్రభుత్వం బెదిరింపుల ద్వారా ఏర్పడిందని, అది ఎక్కువ కాలం నిలవదని అన్నారు. బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పారని టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ అన్నారు. 400 సీట్లు దాటుతామని చెప్పినప్పటికీ 240కే వారు పరిమితమయ్యారని బీజేపీని ఎద్దేవా చేశారు. టీఎంసీకి వ్యతిరేకంగా ఈడీ, సీబీఐని ప్రయోగించినా విజయం సాధించలేకపోయారని అన్నారు. సందేశ్ ఖాళీ నాటకంతో బెంగాల్ పరువు తీయాలని చూశారని మండిపడ్డారు.

## ఏపీ అసెంబ్లీలో మరోసారి తెరపైకి ప్రతిపక్ష నేత హోదా..




ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో మరోసారి తెర పైకి ప్రతిపక్ష నేత హోదా రానుంది. తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పించాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోరుతున్నారు. 11 సీట్లే వచ్చాయి కాబట్టి.. ప్రతిపక్ష హోదా ఇవ్వలేమంటోన్న అధికార పక్షం.. ఇప్పటి వరకు జరగని అసెంబ్లీలో సీట్ల కేటాయింపు జరపని స్పీకర్.. ఈ సమావేశాలకూ సీట్ల కేటాయింపు జరిగే అవకాశం లేదంటోన్న అసెంబ్లీ వర్గాలు.. సీట్ల కేటాయింపు జరపకపోవడంతో సామాన్య సభ్యునిగానే సభలో మాజీ సీఎం జగన్ కూర్చోనున్నారు. కానీ, ఈసారి అసెంబ్లీ సమావేశాలకు విజిటర్స్ పాసుల కుదించారు. ఎమ్మెల్యేల వెంట భారీ ఎత్తున అనుచరులు వస్తుండడంతో పాసులను నియంత్రించాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రులకు రిప్రజెంటేషన్లు ఇవ్వాలంటూ అసెంబ్లీకి నేతలు, కార్యకర్తలు వస్తోన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాక సచివాలయంలో సందర్శకులను కలిసేలా ప్లాన్ చేసుకోవాలని మంత్రులకు సూచనలు చేస్తున్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పేలా ప్రిపేర్ అవ్వాలని మంత్రులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవేమో...



అదేంటి రాష్ట్రంలో ఎన్నికలు అయిపోయి ఏడు నెలలైనా పూర్తి కాలేదు.. అప్పుడే మళ్లీ ఎన్నికలు ఏంటా అనుకుంటున్నారా..? అవును మరి... ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఉప ఎన్నికలు తప్పవేమో అనే అనిపిస్తోంది.

### ఈ ఉప ఎన్నికకు కారణం రుణమాఫీ

ప్రస్తుతం రాష్ట్రంలో పార్టీల మధ్య రుణమాఫీ చిచ్చు రేపింది. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతల పరస్పర రాజీనామాల విమర్శల డ్రామాలతో రాష్ట్ర రాజకీయాల్లో వాడివేడి పరిస్థితి నెలకొంది. ఆగస్టు 15లోపు రుణమాఫీ పూర్తి చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఎప్పుడో సవాల్ చేశారు. దానిని చాలెంజ్‌గా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ రుణమాఫీ చేసి తీరాల్సిందే అని.. దృఢ సంకల్పంతో టార్గెట్‌ను పూర్తిచేసే దిశగా అడుగులు వేస్తున్నది. అందులో భాగంగా ఇప్పటికే లక్ష రూపాయల రుణమాఫీ చేయనే చేసింది. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు అసలు రాజకీయం మొదలైంది. కాంగ్రెస్ నేతలు ఒకరి తరువాత మరొకరు ఇప్పుడు హరీశ్ రావు రాజీనామాను కోరుతున్నారు. మరి ఈ క్రమంలో ఈ రాజీనామా వ్యవహారం ఎక్కడికి దారితీస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

### ఇచ్చిన మాటకు కట్టుబడి..

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఓ ప్రకటన చేశారు. అధికారంలోకి వస్తే ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అనౌన్స్ చేశారు. ఆ మాటకు కట్టుబడిన కాంగ్రెస్ సర్కార్ ముందు నుంచీ ఈ అంశాన్ని సీరియస్‌గానే తీసుకుంటూ వచ్చింది. నిధులను సమీకరించింది. మూడు విడతల్లో రూ.2లక్షలు మాఫీ చేసేందుకు సిద్ధపడింది. గురువారం మొదటి విడతగా రూ.లక్ష రుణమాఫీ చేసింది. 11.50 లక్షల ఖాతాల్లో రూ.6,098కోట్లు జమ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క బటన్‌తో కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు చేర్చారు. మరికొద్ది రోజుల్లో రూ.లక్షన్నర రుణమాఫీ చేస్తామని మొత్తంగా ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రూ.2 లక్షల రుణమాఫీ హామీని పూర్తిగా నెరవేరుస్తామని ప్రకటించారు.

### బీఆర్ఎస్ నేతలు 'రాజీ' పడతారా..

రాష్ట్రంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలంటే దాదాపు రూ.31 వేల కోట్ల వరకు అవసరం పడతాయి. అయితే.. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక డ్యామేజీ అంతా ఇంతా కాదు. అది బీఆర్ఎస్ నేతలకూ తెలుసు. అందుకే.. ఇన్ని నిధులు తేవడం సాధ్యం కాదని.. రుణమాఫీ చేయలేరని అనుకున్నారు. అందుకే.. బహిరంగంగా సవాళ్లు విసిరారు. చెప్పిన సమయంలోగా రుణమాఫీ చేస్తే తాను రాజీనామాకు సిద్ధమని హరీశ్ రావు ప్రకటిస్తే.. కొంత మంది బీఆర్ఎస్ నేతలు ఆయనకు కోరస్ పాడారు. కాంగ్రెస్ కనుక రుణమాఫీ కంప్లీట్ చేస్తే ఒక్క హరీశ్ రావు మాత్రమే కాదు.. పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు అందరు రాజీనామా చేస్తారంటూ ప్రకటించారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి గొప్పలకు పోయారు.

### కాంగ్రెస్ నేతల అటాక్..

ఇచ్చిన మాట ప్రకారం.. ఇప్పటికే ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేసింది. దాంతో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు రివర్స్ అటాక్‌కు దిగారు. సవాల్ విసిరిన వారిని రాజీనామా చేయమని తాను అడగను అని ఇప్పటికే సీఎం రేవంత్ ప్రకటించారు. కానీ.. కాంగ్రెస్ పార్టీలోని ఇతర ముఖ్యనేతలు మాత్రం రాజీనామా కోసం పట్టుబడుతున్నారు. రాజీనామా పత్రాలు ఎక్కడ అంటూ ఎదురుదాడికి దిగుతున్నారు. సవాల్ చేసినట్లు కాదని.. ఆ సవాల్‌కు కట్టుబడి ఉండాలంటూ గత రెండు రోజులుగా విమర్శలు చేస్తున్నారు. అయితే.. కాంగ్రెస్ నేతల మాటలకు కౌంటర్‌గా ఇప్పుడు బీఆర్ఎస్ నేతల నుంచి ఎలాంటి మాటలు వినిపించడం లేదు. అనవసరంగా చాలెంజ్ చేసి ఇరుక్కుపోయామా అని కలవరపడుతున్నట్లుగా తెలుస్తున్నది. అందుకే.. ఏ ఒక్క బీఆర్ఎస్ నేత కూడా నోరువిప్పడం లేదు.

### గులాబీలో అయోమయం

ఇప్పటికే రాష్ట్రంలో అధికారం కోల్పోయి బీఆర్ఎస్ పార్టీ ఆగమాగం అవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతాం కూల్చుతాం అంటూ చెబుతూ వస్తున్నారు. ఈ వ్యాఖ్యలను కాస్త కాంగ్రెస్ సీరియస్‌గా తీసుకొని ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపింది. దాంతో ఇప్పటికే దాదాపు పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికొంత మంది వరుసలో ఉన్నట్లుగా కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు చెప్తున్నారు. ఈ పరిణామాలన్నింటికి తోడుగా ఇప్పుడు ఈ రుణమాఫీపై చేసిన సవాళ్లు పెద్ద తలనొప్పిలా మారాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు.. ఇప్పుడు ఏం మాట్లాడాలో కూడా అర్థం కాని పరిస్థితి వచ్చింది. అనవసరమైన చాలెంజ్‌లకు పోయి పార్టీని మరింత అట్టడుగుకు చేర్చారని పార్టీలోని ముఖ్య నేతలపై మండిపడినట్లుగానూ తెలుస్తున్నది. ఫైనల్‌గా రాజీనామాలు తమకు కొత్త కాదు.. ప్రజల కోసం ఎందాకైనా వెళ్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్న మాటలకు కట్టుబడి రాజీనామాలకు పోతే.. ఎంత మంది రాజీనామాలు చేస్తారు..? ఎన్ని స్థానాలకు ఉప ఎన్నిక జరగచ్చు..? అనే చర్చ సైతం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

# 'సరస్వతీ విశ్వవిద్యాలయం'..ముందడుగు వేసేనా ..

చదువుల తల్లి జ్ఞాన సరస్వతీ దేవి కొలువైన జిల్లా.. వెనుకబడిన జిల్లాగా పేరు.. ప్రకృతి అందాలతో కూడిన దక్షిణ కశ్మీరం.. ఇదీ క్లుప్తంగా ఉమ్మడి ఆదిలాబాద్ చరిత్ర. ఇలాంటి చోట సరస్వతీ దేవి పేరిట రాష్ట్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని జిల్లా వాసులు ఏళ్లుగా కోరుతున్నారు. పాలకులు హామీలు గుప్పిస్తున్నారు. కానీ, కార్యరూపం దాల్చడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేర్వేరు సందర్భాల్లో యూనివర్సిటీ ఏర్పాటుపై ప్రకటనలు చేశారు. తాజాగా... రాష్ట్రంలోని ప్రాధాన్యత అంశాలకు నిధుల కేటాయింపు జరుగుతున్న తరుణంలో యూనివర్సిటీ ఏర్పాటుకై నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్తగా రాష్ట్ర విశ్వవిద్యాలయం ఏర్పాటుతో సామాజిక, ఆర్థిక సవాళ్లతోపాటు, విద్యావకాశాలు పెరుగుతాయని, స్థానిక అభివృద్ధికి దోహదపడుతుందని అంతా భావించారు. దీనికి కొనసాగింపుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నత విద్యాశాఖ సమీక్షా సమావేశాల్లో త్వరలో ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలలో రాష్ట్ర విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తామని, సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ఉన్నత విద్యాశాఖాధికారులకు ఆదేశాలు సైతం జారీ చేశారు. దీంతో యూనివర్సిటీ ఏర్పాటుకు ముందడుగు పడిందని అంతా భావించారు. సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, స్థలం ఎంపిక, మౌలిక సదుపాయాల అభివృద్ధితో కూడిన కార్యాచరణ ప్రణాళికల వైపుగా ఈ ఆదేశాలు ఒక కీలకమైన దశ అయితే, వార్షిక బడ్జెట్లో నిధుల కేటాయింపుపై ఆశాజనక పరిణామాలు ఉన్నాయి.

### ప్రణాళిక అనుమతులు ఇలా..

నూతన రాష్ట్ర విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ కీలక పాత్ర పోషిస్తాయి. ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఉన్నత విద్యా మౌలిక సదుపాయాలు వనరుల అవసరాన్ని బట్టి ప్రభుత్వం కొత్త విశ్వవిద్యాలయం లక్ష్యాలు, నిర్మాణం నిధులను వివరించే ప్రతిపాదన, ఏర్పాటుకు సంబంధించి ప్రవేశపెట్టిన బిల్లును రాష్ట్ర శాసనసభ ఆమోదించాలి. తెలంగాణ గవర్నర్ ఈ బిల్లుకు ఆమోదం తెలపాలి. దీంతో కొత్త యూనివర్సిటీ ఏర్పాటుకు మార్గం సుగమమవుతుంది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్‌ఈ) కూడా సంప్రదింపుల పాత్ర పోషించి, సిఫార్సులు అందించడంతో పాటు రాష్ట్ర ఉన్నత విద్యా విధానాలు, లక్ష్యాలకు అనుగుణంగా కొత్త విశ్వవిద్యాలయం ఉండేలా బాధ్యత వహిస్తుంది. ప్రాథమిక అనుమతుల అథారిటీ రాష్ట్ర స్థాయిలో ఉండగా, కొత్త విశ్వవిద్యాలయాలకు భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని చట్టబద్ధ సంస్థ అయిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి కూడా గుర్తింపుతో పాటు నిర్దిష్ట విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఉందని




నిర్ధారించాల్సి ఉంటుంది. కొత్త యూనివర్సిటీ ఏర్పాటైన తర్వాత ఉన్నత విద్యలో నాణ్యత, ప్రమాణాలను నిర్ధారించడానికి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) వంటి జాతీయ సంస్థల నుంచి అక్రిడిటేషన్ పొందడం కోసం ముందడుగు వేయాల్సి ఉంటుంది.

### నిధుల పరంపర...

నూతన రాష్ట్ర విశ్వవిద్యాలయ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు, ఇతర ఆర్థిక వనరులు పొందే విధానంలో ప్రాథమిక బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ఉన్నత విద్యాశాఖకు రాష్ట్ర బడ్జెట్‌లో భాగంగా నిధులు కేటాయిస్తుంది. కొత్త విశ్వవిద్యాలయానికి నిర్దిష్ట కేటాయింపులతో కూడిన వార్షిక బడ్జెట్‌ను రాష్ట్ర శాసనసభ ఆమోదిస్తుంది. ఈ నిధులు మూలధన వ్యయం (మౌలిక సదుపాయాలు, భవనాలు, పరికరాలు) నిర్వహణ ఖర్చులు (జీతాలు, యుటిలిటీలు, నిర్వహణ ఖర్చులు) కోసం ఉపయోగపడతాయి. కేంద్ర ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా, రాష్ట్ర విశ్వవిద్యాలయాల స్థాపన అభివృద్ధికి అదనపు గ్రాంట్లు, నిధులను కూడా అందిస్తుంది. ఇవి మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశోధన సౌకర్యాలు నిర్దిష్ట విద్యా కార్యక్రమాలకు తోడవుతాయి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కూడా వివిధ పథకాల కింద ఆర్థిక సహాయం అందిస్తుంది. ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్(పీఎం-ఉష) వంటి సంస్థల నుండి నిధులు కొత్త సౌకర్యాల నిర్మాణానికి ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాల ఆధునీకరణకు తోడ్పడతాయి. ఐసిఎస్ఎస్ఆర్, అంతర్జాతీయ సంస్థల గ్రాంట్లకు తోడుగా విద్యార్థుల నుండి వసూలు చేసిన ట్యూషన్ ఇతర ఫీజులు స్థిరమైన ఆదాయ ప్రవాహాన్ని అందిస్తాయి.

### 'అడవులజిల్లా'కు దక్కని విశ్వవిద్యాలయాలు..

తెలంగాణ రాష్ట్రంలో భౌగోళికంగా పెద్దదైన ఉమ్మడి ఆదిలాబాద్ (ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం ఆసిఫాబాద్)లో అడవుల విస్తీర్ణం ఎక్కువే. 'అడవులజిల్లా'గా పేరున్న ఈ జిల్లా, వివిధ శాస్త్రాల్లో పరిశోధనకు ఎంతో అవకాశమున్న ప్రాంతం. తెలంగాణ ఏర్పాటు తర్వాత దాదాపు పదేళ్లపాటు 'ఇద్దరు' అటవీశాఖ మంత్రులు (జోగు రామన్న, ఇంద్రకరణ్ రెడ్డి) ఈ జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహించినప్పటికీ, వారి వైఫల్యంతో ఈ జిల్లాలో 'అటవీ 'విశ్వవిద్యాలయం' ఏర్పాటును కోల్పోయింది. ప్రతి రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసే ఏకైక గిరిజన యూనివర్సిటీలో భాగంగా..గిరిజనుల జనాభా అధికంగా ఉన్న జిల్లాను వదిలి చివరికి పూర్తిస్థాయిలో 'కేంద్రనిధులతో' సమ్మక్క సారక్క యూనివర్సిటీని వరంగల్ జిల్లాకి కేటాయించారు.

### ప్రతిపాదనోద్యమాల ఫలితంగా తెరపైకి..


శ్రీ జ్ఞానసరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితి 2009 సంవత్సరం నుండి 2024 వరకు జిల్లాలో రాష్ట్ర విశ్వవిద్యాలయాన్ని' ఏర్పాటుచేయాలనే ఆకాంక్షను తెరపైకి తెచ్చింది. ఉమ్మడి రాష్ట్రం నుండి మొదలుకుని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు జరిగే వరకు వరుసగా ఏర్పడిన వేర్వేరు ప్రభుత్వాలకు ప్రతిపాదనలు చేసింది. ఇరురాష్ట్రాల ఉన్నత విద్యామండలిలకు సైతం పలుమార్లు ప్రతిపాదనలు అందజేసింది. 2016లో కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ దృష్టికి తీసుకెళ్లింది. గతంలో విశ్వవిద్యాలయంగా నిర్మల్ పీజీ కళాశాల ఉన్నతీకరణకు రూ.55 కోట్లు మంజూరై నాయకుల వైఫల్యంతో వెనక్కి వెళ్లాయి. ఇన్నేళ్లూ మరుగునపడి, రేవంత్ రెడ్డి ప్రకటనలతో మళ్లీ వెలుగులోకి వచ్చింది.

### వార్షిక బడ్జెట్‌లో కేటాయింపులు జరిగేనా..

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీతో పాటు త్వరలో డిజిటల్ యూనివర్సిటీ ఏర్పాటుకై ముఖ్యమంత్రి ప్రకటనలు, స్థల పరిశీలన చర్యల కార్యాచరణకు ఆఘమేఘాల మీద అడుగులు పడ్డాయి. ఈ ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్‌లో కేటాయింపులు జరిపినప్పుడే ప్రభుత్వ ఆర్థిక నిబద్ధత, చిత్తశుద్ధి ప్రదర్శితమౌతుందనేది నిర్వివాదాంశం, భావితరాల ఆవిష్కరణలకు, జీవితాలకు కొత్తబాటలు వేసేలా వచ్చే విద్యాసంవత్సరానికల్లా 'కొత్త రాష్ట్ర విశ్వవిద్యాలయాన్ని' ప్రారంభించేలా ప్రభుత్వం చొరవ చూపాలి.

# "పకోడీలు. పంక్చర్ షాపులు"

కొన్ని సందర్భాలు విషయాన్ని కుండబద్దలు కొడతాయి. మరుగుపరచబడ్డ నిజాలను వెలుగులోకి తెస్తాయి. మంగళవారం ముంబై ఎయిర్పోర్టులో జరిగిన తొక్కిసలాట సరిగ్గా అలాంటి సందర్భమే. 'ఎయిర్ ఇండియా ఎయిర్పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్' చేపట్టిన లోడర్ ఉద్యోగాల భర్తీ కార్యక్రమం ఈ తొక్కిసలాటకు దారితీసింది. రెండువేల ఉద్యోగాల కోసం ఇరవై అయిదు వేలమంది రావడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇలాంటి ఘటనలు ఈ దేశానికి కొత్తేమీకాదుగానీ, ఈ సందర్భంగా ఇంటర్వ్యూ కేంద్రం వద్దకు వేలాదిమంది ప్రాణాలకు తెగించి పరుగులు తీస్తున్న దృశ్యాలు.. సినిమా స్టంట్లను తలపిస్తూ వాహనాలపై నుంచి, చెట్లపై నుంచి అక్కడికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్న దృశ్యాలు.. ఈ దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య తీవ్రతకు అద్దం పడుతున్నాయి. ఈ ఘటనకు కేవలం కొద్దిరోజుల ముందు.. 'మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా గత మూడేండ్లలో ఎనిమిది కోట్ల ఉద్యోగాలు కల్పించి రికార్డు సృష్టించింది' అని ఇదే ముంబై వేదికగా ఈ దేశ ప్రధాని ప్రకటించారు. ఇది ఎంత పచ్చి అబద్ధమో ఈ ఘటన తేల్చి చెబుతోంది. ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలో కొచ్చిందీ ప్రభుత్వం. ఆ లెక్కన ఈ పదేండ్లలో ఇరవైకోట్ల ఉద్యోగాలివ్వాలి. కానీ మన దేశంలో ప్రస్తుత నిరుద్యోగిత రేటు 9.2. గత నాలుగున్నర దశాబ్దాల కాలంలో ఏనాడూ ఈ స్థాయిలో నమోదు కాలేదు. 1991నాటి ఆర్థిక సంక్షోభం సమయంలో కూడా ఈ దుస్థితి లేదు. అందువల్ల, ఏలినవారి మాటల్లో నిజాలూ నీతీ నిజాయితీలూ వెతకడమంటే.. గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలేరుకోవడమేనని ఈ ఘటన మరోసారి రుజువు చేస్తోంది. నిజానికి ఈ లోడర్ ఉద్యోగాలకు కనీస విద్యార్హతలుంటే చాలు. కానీ దరఖాస్తు చేసుకున్న వారిలో అనేకులు పోస్ట్ గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, ఎంబీఏ చదువుకున్నవారు.



అంత ఉన్నత చదువులు చదివి కూడా ఇంత చిన్న ఉద్యోగానికి పోటీపడుతున్నారంటే సమస్య తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలోనే అధ్యధిక యువసంపత్తి కలిగిన దేశం మనది. ఏ దేశానికైనా ఇంతకు మించిన అద్భుత వనరేముంటుంది. కానీ ఇది నాణానికి ఒకవైపే. రెండోవైపున ఈ అపారమైన యువ సంపత్తి నిర్వీర్యమవుతోంది. పని చేయగలిన శక్తి ఉండి, చేయాలన్న కోరిక ఉండికూడా పని దొరకని దౌర్భాగ్యస్థితిని ఎదుర్కొంటోంది. చిత్రమేమి టంటే సమస్య తీవ్రత తెలిసి కూడా మన ప్రభుత్వాలు ఉద్యోగాల కల్పనకు పూనుకోవు. ఖాళీగా ఉన్న పోస్టులూ భర్తీ చేయవు. కనీసం రిటైరవుతున్న వారి స్థానంలోనైనా నియామకాలు చేపట్టవు. ఎందుకంటే కారల్ మార్క్స్ చెప్పినట్టు 'పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆ వ్యవస్థ మనుగడ కోసమే నిరుద్యోగం నిరంతరం పెంచి పోషించబడుతుంది. నిరుద్యోగ సైన్యం సదా సిద్ధంగా ఉంటేనే శ్రమదోపిడీ యథేచ్ఛగా సాగుతుంది. అందుకే పెట్టుబడిదారీ విధానం ఉన్నంత కాలం నిరుద్యోగం ఉంటుంది.' కాబట్టే తీరికలేని కార్పొరేట్ల సేవలో తరిస్తూ, యువతకు ఉద్యోగాలూ ఉపాధి కల్పన తమ బాధ్యత అనే సంగతే ఈ ప్రభుత్వాలు విస్మరించాయి. పార్టీ ఏదైనా, ప్రభుత్వమెవరిదైనా గత నలభై ఏండ్లుగా ఇదే తంతు. ఈ తంతులో ఘనత వహించిన ప్రస్తుత సర్కారు తీరేవేరు. దేశాన్ని దశాబ్దాలుగా పీడిస్తున్న సమస్యను పరిష్కరించకపోగా పరిహాసం చేయడం ఈ ప్రభుత్వ పెద్దలకు పరిపాటిగా మారింది. ఆదివారంనాడు మధ్యప్రదేశ్లో బీజేపీ ఎమ్మెల్యే పన్నాలాల్ షాక్యా చేసిన వ్యాఖ్యలు ఇందుకు తాజా ఉదాహరణ. 'నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా ఈ కాలేజీ డిగ్రీలతో ప్రయోజనమేమీ లేదు. వీటికి బదులు మోటార్ సైకిల్ పంక్చర్ షాపులు తెరవండి' అంటూ సాక్షాత్తూ అమిత్ షా గారి సమక్షంలో ఓ అధికారిక కార్యక్రమంలోనే సెలవిచ్చారాయన. ప్రతిష్టాత్మక 'పీఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్' ప్రారంభసభలో ఈ వ్యాఖ్యలు చోటుచేసుకోవడం గమనార్హం. అయినా పకోడీలు వేసుకోండని స్వయంగా ప్రధానితో సహా మంత్రులంతా చెపుతుంటే ఈయన పంక్చర్లు వేసుకోమనడంలో ఆశ్చర్యమేముంది! ఇలాంటి సందర్భాల్లోనే.. 'ఏలికలే ఈ తీరున ఉంటే ఇక దేశమేరీతిన బాగుపడుతుంది?' అన్న ప్రశ్న సమాజాన్ని కలవరపెడుతుంది. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్యం తరువాత కూడా ఏయే వర్గాలవారిని ఎలా బుదగిరిచ్చాలనే కుటిల పన్నాగాలతో పొద్దు పుచ్చడమే వీరి విధానంగా కొనసాగుతుండటం ఓ విషాదం. తాయిలాలు ప్రకటిస్తే ఓట్లు రాలతాయని భావనే తప్ప ప్రజల ఆకాంక్షలూ అవసరాల పట్టింపే వీరికుండదు. సంక్షేమం అన్నది తాత్కాలిక ఉపశమనమేగానీ అదే శాశ్వత పరిష్కారం కాదు. కుల, మత, జాతి భేదాలు లేకుండా అందరికీ చేతినిండా పని, పనికి తగ్గ ఫలితం లభించాలి. ప్రజలంతా ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితులు నెలకొనాలి. ఇందుకు ఏ ప్రభుత్వానికైనా ఉద్యోగాల కల్పన ఓ కీలకమైన కర్తవ్యం. ఇందుకోసం దీర్ఘకాలిక వ్యూహంతో కూడిన సమగ్రాభివృద్ధి విధానం అవసరం. దీన్ని మన ప్రభుత్వాలూ పౌరసమాజమూ గుర్తించనంతకాలం నిరుద్యోగం ఓ జవాబులేని ప్రశ్నగానే మిగిలిపోతుంది.